# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 180 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 08 - జూలై- 2025

## లక్ష ఎకరాల్లో ఉపాధి ఉద్యానవనాలు



## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

జులై మొదటి వారానికి దాదాపు

నిండిపోయిన శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలానికి కొనసాగుతోన్న వరద

గేట్లు ఎత్తేందుకు అధికారుల సన్నాహాలు



అమరావతి : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. మిగతా..2లో

## జపాన్‌లో 'హనకో' అనే కోయి చేప 226 ఏళ్లు బతికిన వైనం

పెంపుడు చేపలు కొన్ని దశాబ్దాల పాటు జీవించే అవకాశం

సరైన సంరక్షణతో గోల్డ్ ఫిష్ 40 ఏళ్ల వరకు జీవించగలదు

ఆస్కార్, ఏంజెల్ వంటి చేపలు 15-20 ఏళ్లు బతుకుతాయి

పెద్ద ట్యాంకులు, పరిశుభ్రమైన నీరు చేపల ఆయుష్షును పెంచుతాయి



పెంపుడు జంతువులంటే కుక్క, పిల్లి మాత్రమే కాదు... చాలామంది ఇళ్లలో అక్వేరియం చేపలను కూడా ఎంతో ఇష్టంగా పెంచుకుంటారు. అయితే, వాటి ఆయుష్షు కొన్నేళ్లే అని చాలామంది భావిస్తారు. కానీ, ఈ అంచనాను తలకిందులు చేస్తూ ఏకంగా రెండు శతాబ్దాలకు పైగా జీవించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది 'హనకో' అనే చేప. జపాన్‌కు చెందిన ఈ ఆడ కోయ్ చేప ఏకంగా 226 సంవత్సరాలు బతికింది. మిగతా..2లో

## ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి మన్‌సుఖ్

# మాండవీయతో రేవంత్ భేటీ

- తెలంగాణలో జాతీయ క్రీడలు నిర్వహించాలని విజ్ఞప్తి
- 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' రాష్ట్రానికి కేటాయించాలని కోరిక
- ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్రమంత్రికి కీలక విజ్ఞప్తి!
- క్రీడా వసతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని మనవి
- క్రీడాకారులకు రైలు ఛార్జీల రాయితీ పునరుద్ధరించాలని డిమాండ్




హైదరాబాద్ : తెలంగాణలో క్రీడారంగానికి పెద్దపీట వేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమయ్యారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా మార్చేందుకు అవకాశం కల్పించాలని ఈ భేటీలో ఆయన కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో 'ఖేలో ఇండియా'తో

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై

# హరీశ్ రావు తీవ్ర విమర్శలు

- ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోందని ఆరోపణ
- కేసీఆర్ నాట్ల మధ్య.. రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు ఇస్తున్నారని వ్యాఖ్య
- గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి
- ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. మిగతా..2లో

## అప్పుడే భయపడలేదు..

# రప్పా, రప్పాకు భయపడతామా

- వైఎస్సార్ హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారని.. అప్పుడే భయపడలేదని..
- రప్పా, రప్పాకు భయపడతామా అని మంత్రి లోకేష్ అన్నారు.
- ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు ఇంటి గేటుకు తాళ్లు కట్టారని గుర్తుచేశారు.



నెల్లూరు, జులై 7: ప్రతిపక్షంలో ఉన్నా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలోమార్పు రాలేదని, ఇప్పటికీ హెలికాప్టర్లలోనే తిరుగుతున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈరోజు (సోమవారం) నెల్లూరు పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా మనుషుల్ని చంపుకుంటూ వెళ్తున్నారని.. పల్నాడు జిల్లా పర్యటనలో ఒకరిని పరామర్శించడానికి వెళ్లి ముగ్గురిని చంపారని మండిపడ్డారు. 'జనసమీకరణ మనం చేయలేక కాదు.. మనవల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు. కార్యకర్త కారు కిందపడితే కనీసం దిగి చూడలేదు. దిగి చూసి ఆసుపత్రికి పంపించి ఉంటే బతికేవాడు. బాధిత కుటుంబం తల్లిని తీసుకువచ్చి కనీసం కూర్చోపెట్టలేదు. గ్లాస్ మంచినీరు అయినా ఇచ్చారా? సొంత కార్యకర్త చనిపోతే నిల్చొని రెండు భుజాలు తట్టి వెళ్లిపోయారు' అంటూ ఫైర్ అయ్యారు. వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. బ్లేడ్ బ్యాచ్‌ను, గంజాయి బ్యాచ్‌ను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారని.. అప్పుడే భయపడలేదని.. రప్పా, రప్పాకు భయపడతామా అని అన్నారు. మిగతా..2లో

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

- రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం చంద్రబాబు సమీక్ష
- క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు





అమరావతి : టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం..

## ఈ విషయంలో

# కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది

- జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నామన్న ఉపరాష్ట్రపతి
- మూడు దశాబ్దాల నాటి సుప్రీంకోర్టు తీర్పే ఇందుకు కారణమని వెల్లడి
- జడ్జి అధికారిక నివాసంలో భారీగా నగదు దొరకడం ఘోరమైన నేరమని వ్యాఖ్య
- న్యాయమూర్తులను కాపాడాలి కానీ, ఇలాంటి ఘటనలు ఆందోళనకరం అన్న ధన్‌ఖడ్
- కేరళ పర్యటనలో భాగంగా న్యాయ విద్యార్థులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు



ఢిల్లీ: జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నగదు దొరికిన కేసులో ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా న్యాయవ్యవస్థ అనుమతి లేకుండా న్యాయమూర్తిపై కేసు నమోదు చేయడానికి వీల్లేకుండా పోయిందని ఆయన అన్నారు. సోమవారం కేరళ పర్యటనలో భాగంగా కొచ్చిలోని నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్ విద్యార్థులు, మిగతా..2లో

## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్



పరామర్శల పేరుతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

ఈ యాత్ర పేరుతో ఆయన బల ప్రదర్శన చేస్తున్నారని విమర్శించారు.

న్యూఢిల్లీ, జులై 07: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మరోసారి మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. మిగతా..2లో

## ఎన్నికల హామీలు అమలు చేయకుండా

# ప్రజలను బీజేపీ భయపెడుతోంది

- ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్‌లో నిర్వహించిన సభలో మాట్లాడిన మల్లికార్జున ఖర్గే- బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు
- ప్రజలు తమ భూమి, అడవి, నీరును కాపాడుకోవాలంటే ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.
- కాంగ్రెస్‌ను బీజేపీ అప్రతిష్టపాలు చేయడానికే ప్రయత్నిస్తోంది' అని మల్లికార్జున ఖర్గే అన్నారు.
- ప్రధాని మోదీ మన గిరిజన సోదరుల జీవితాలను నాశనం చేస్తున్నారు' అని ఖర్గే విమర్శించారు.




ఢిల్లీ : బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వదిలేసిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ప్రజలను, కాంగ్రెస్? నాయకులను భయపెట్టడానికే బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజలు తమ భూమి, అడవి, నీరును కాపాడుకోవాలంటే ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్‌లో నిర్వహించిన

# శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

ఈ నేపథ్యంలో శ్రీశైలానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ మేరకు జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1,98,550 క్యూసెక్కులు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు ఔట్ ఫ్లో 59,239 క్యూసెక్కులుగా ఉంది. కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 23,924 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315, కరెంట్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్?కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 880.40 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలుగా ఉంది. ప్రస్తుతం 190.33 టీఎంసీలకు చేరింది.

### శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద

శ్రీశైలానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా జూన్‌లోనే వరద ప్రారంభమైంది. జులై మొదటి వారానికి దాదాపు జలాశయం నిండిపోయింది. దీంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం నాడు గేట్లు ఎత్తనున్నారు. ఈ మేరకు అధికారులు మంత్రి నిమ్మల రామానాయుడికి ఆహ్వానం పంపించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానిస్తున్నారు. గేట్లు ఎత్తే సమయంలో అమాత్యులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా కృష్ణమ్మకు గంగాహారతి ఇవ్వనున్నారు. అదేవిధంగా కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం గేట్లు ఎత్తి నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తారు. మరోవైపు నదీ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద శనివారం నాడు సాయంత్రానికి 28.11 మీటర్లకు నీటి మట్టం పెరిగింది. 48 గేట్ల నుంచి రెండు లక్షల క్యూసెక్కులు స్పిల్ ఛానల్ ద్వారా గోదావరిలోకి వెళ్తోంది.పట్టిసీమ నుంచి 2800 క్యూసెక్కులు పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకంలోని ఎనిమిది పంపుల నుంచి శనివారం 2800 క్యూసెక్కులు ప్రాజెక్టు కుడి కాలువలోకి విడుదల చేశారు.

# ఈ విషయంలో కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది

అధ్యాపకులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జస్టిస్ వర్మ కేసును ప్రస్తావిస్తూ, ఓ హైకోర్టు న్యాయమూర్తి అధికారిక నివాసంలో అంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం 'ఘోరమైన నేరం' అని అభివర్ణించారు. "ఆ డబ్బు ఎక్కడిది? దాని మూలాలేంటి? ఒక న్యాయమూర్తి ఇంటికి అది ఎలా చేరింది?" అని ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ఘటనలో పలు చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని, దీనిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. "కేంద్ర ప్రభుత్వం చేతులు కట్టేసినట్లుగా ఉంది. 90వ దశకంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా మేం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నాం. నేను న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని, న్యాయమూర్తుల రక్షణను గట్టిగా సమర్థిస్తాను. అనవసరమైన వ్యాజ్యాల నుంచి వారిని కాపాడాలి. కానీ ఇలాంటి తీవ్రమైన ఘటనలు జరిగినప్పుడు మౌనంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది," అని ధన్‌ఖడ్ అన్నారు. మార్చి 14, 15 తేదీల మధ్య రాత్రి న్యాయవ్యవస్థకు ఒక చీకటి రాత్రి అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో జస్టిస్ వర్మ ఢిల్లీ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు, బయట ఉన్న ఓ గదిలో కాలిపోయిన నోట్ల కట్టల సంచులు బయటపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ విచారణ జరుపుతోంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు గతంలోనే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు సూచించారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు.

# ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో రేవంత్ భేటీ

పాటు ప్రతిష్ఠాత్మకమైన 40వ జాతీయ క్రీడలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ విన్నవించారు. ఈ మెగా ఈవెంట్ల నిర్వహణకు తెలంగాణ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. క్రీడల నిర్వహణకు అవసరమైన శిక్షణ, వసతుల కల్పన కోసం 'ఖేలో ఇండియా' పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలు ఛార్జీల్లో అందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎందరో క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# ఎన్నికల హామీలు అమలు చేయకుండా ప్రజలను బీజేపీ భయపెడుతోంది

'జై జవాన్- జై కిసాన్ జై సంవిధాన్?' సభలో మాట్లాడిన ఖర్గే బీజేపీపై విమర్శలు వర్షం కురిపించారు. 'మోదీ ప్రభుత్వంలో పేదలు దోపిడీకి గురవుతున్నారు. ప్రధాని మోదీకి విదేశాలు చుట్టేసే సమయం ఉంది. కానీ, 2023 నుంచి మణిపుర్‌ను సందర్శించే సమయం లేదు. ఈడీ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోంది. వాటి ద్వారానే ప్రతిపక్ష నేతలను భయపెట్టే ప్రయత్నం చేస్తోంది. కానీ, మేం ఎప్పటికీ భయపడం. మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్? సహా చత్తీస్?గఢ్?లోని కాంగ్రెస్? నాయకులను దర్యాప్తు సంస్థలను ఉపయోగించి వేధింపులకు గురి చేస్తున్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి నాయకులను కూడా నేషనల్ హెరాల్డ్ కేసులో ఇరికించేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్‌ను బీజేపీ అప్రతిష్టపాలు చేయడానికే ప్రయత్నిస్తోంది' అని మల్లికార్జున ఖర్గే అన్నారు.

### ఎన్నికల హామీలు గెలిచాక మర్చిపోతారు : ఖర్గే

బీజేపీ ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇస్తుందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా మరిచిపోతుందని మల్లికార్జున ఖర్గే అన్నారు. 'అందరినీ బెదిరించడం బీజేపీ నాయకులకు అలవాటు. భయపడకుండా ఉండగలిగితేనే మీరు బతుకుతారు. మనం జలం, జంగల్, జమీన్?ను కాపాడుకోవాలంటే మనం ఐక్యంగా పోరాడాలి. అదానీ, అంబానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తలు ఛత్తీస్?గఢ్?కు వచ్చి భూములు ఆక్రమించుకుంటున్నారు. గనుల కోసం అడవుల్లోని లక్షలాది చెట్లను నరికివేస్తున్నారు. ప్రధాని మోదీ మన గిరిజన సోదరుల జీవితాలను నాశనం చేస్తున్నారు' అని ఖర్గే విమర్శించారు. కేంద్ర హోంమంత్రి అమిత్? షా ఛత్తీస్?గఢ్?కు ఎందుకు మళ్లీ మళ్లీ వస్తున్నారు? ఇది మీ అత్తమామల ఊరా? అంటూ మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. 'ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా మోదీ, అమిత్? షానే అనుసరిస్తారు. వాళ్లు లేవమంటే లేస్తారు. కూర్చోమంటే కూర్చుంటారు ఇది ఛత్తీస్?గఢ్? ఆత్మ గౌరవానికే పెద్ద అవమానం. రాష్ట్రంలోని బొగ్గు, ఇతర ఖనిజ నిక్షేపాలను దోచుకోవడానికి చాలా మంది పారిశ్రామికవేత్తలు వస్తున్నారు. వాళ్లకు ఇక్కడి ప్రజల మీద ఎలాంటి శ్రద్ధ లేదు. ప్రజల గురించి ఆందోళన చెందడం లేదు. మోదీ, అమిత్ షా ఈ పారిశ్రామిక వేత్తలకు మద్దతు ఇస్తున్నారు. ఖనిజాలను తనిఖీ చేయడం కోసమే అమిత్? షా ఇక్కడుకు వచ్చేది' అని అమిత్? షా పేర్కొన్నారు.

# అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్



సోమవారం న్యూఢిల్లీలో మంత్రి కె. అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడిదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్‌కు వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. అందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉందన్నారు.

# అప్పుడే భయపడలేదు.. రప్పా, రప్పాకు భయపడతామా : మంత్రి లోకేష్

మొదటి పేజి తరువాయి

ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు ఇంటి గేటుకు తాళ్లు కట్టారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తిరిగే హక్కు ఉందన్నారు. కానీ తిరగమంటే మనుషులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారన్నారని మంత్రి లోకేష్ ఫైర్ అయ్యారు.

### వారే నాకు స్ఫూర్తి

తెలుగుదేశం పార్టీ గుండెచప్పుడు కార్యకర్త అని మంత్రి అన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారని తెలిపారు. అంజిరెడ్డి తాత, మంజులా రెడ్డి, తోట చంద్రయ్య, చెన్నుపాటి గాంధీలే తనకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. కార్యకర్తల పోరాటాన్ని విస్మరించకూడదన్నారు. తనను అనేక విధాలుగా అవమానించారని.. 164 సీట్లతో రికార్డ్ బ్రేక్ చేశామన్నారు. దేశ చరిత్రలో 94 శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుందని... ఇందుకు కారణం కార్యకర్తలే అని మంత్రి వెల్లడించారు. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలను కలిసిన తర్వాతే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకునేందుకే సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఏదైనా నిర్ణయంలో సమస్యలు ఉంటే వెనక్కి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే




వ్యవహరించాలని కార్యకర్తలకు మంత్రి లోకేష్ తెలిపారు. 'నేడు పోలీసులు మనకు సెల్యూట్ చేస్తున్నారు. ఇదే పోలీసులు మనం ప్రతిపక్షంలో ఉండగా ఇబ్బందులకు గురిచేశారని' పేర్కొన్నారు. 'నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. ఒక్కసారి చంద్రబాబు నిర్ణయం తీసుకున్న తర్వాత తలవంచి పనిచేస్తా. పార్టీ ఫస్ట్, కార్యకర్తలు ఫస్ట్. కార్యకర్తలు అలక మానుకోవాలి. మన సమస్యలు కలిసికట్టుగా కూర్చొని మనమే పరిష్కరించుకోవాలి' అని లోకేష్ పిలుపునిచ్చారు.

### ప్రజల్లోకి సంక్షేమ కార్యక్రమాలు

ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్, పెన్షన్లు అందజేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే డీఎస్సీ ద్వారా ఆగష్టు నాటికి ఉపాధ్యాయ నియామకాలు చేపడతామని ప్రకటించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామని, రూ.2వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని చెప్పారు. టీసీఎస్, కాగ్నిజెంట్, రిఫైనరీ పరిశ్రమలు వస్తున్నాయన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ అందిస్తున్నామని.. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. జగన్ రెడ్డి అహంకారం వల్లే 151 సీట్లు 11 అయ్యాయనన్నారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడాలని... బాధ్యతగా పనిచేయాలని.. మార్పుకోసం, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని గుర్తుంచుకోవాలని కార్యకర్తలకు మంత్ర దిశానిర్దేశం చేశారు. సమన్వయ సమావేశం అనంతరం దాదాపు 1500 మందిని మంత్రి నారా లోకేష్ కలిశారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కరించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రతిఒక్కరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ కేపీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# జపాన్‌లో 'హనకో' అనే కోయి చేప 226 ఏళ్లు బతికిన వైనం

మొదటి పేజి తరువాయి

1751లో పుట్టి, 1977లో మరణించిన ఈ చేప వయసును దాని పొలుసులపై ఉండే వలయాలను (గ్రోత్ రింగ్స్) శాస్త్రీయంగా విశ్లేషించి నిర్ధారించారు. ఒకే చేప పలు తరాల యజమానులను చూడగలగడం జీవశాస్త్రంలోనే ఒక అద్భుతంగా నిలిచింది. హనకో కథ, అక్వేరియం జీవుల పెంపకంపై మనకున్న అభిప్రాయాలను పూర్తిగా మార్చేస్తుంది.

### హనకో మాత్రమే కాదు... ఎన్నో దీర్ఘాయుష్న జీవులు

హనకో కథ అసాధారణమైనప్పటికీ, సరైన వాతావరణం, సంరక్షణ కల్పిస్తే దశాబ్దాల పాటు జీవించే చేపలు చాలానే ఉన్నాయి. హనకో జాతికి చెందిన కోయ్ చేపలు సాధారణంగా 25 నుంచి 40 ఏళ్ల వరకు జీవిస్తాయి. వీటికి విశాలమైన చెరువులు, శుభ్రమైన నీరు, పోషకాహారం చాలా అవసరం. అందుకే వీటిని ఎక్కువగా పెద్ద ఆరుబయలు చెరువులలో పెంచుతారు. ఇక ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణంగా పెంచుకునే గోల్డ్ ఫిష్ సంగతి చూస్తే, వాటిని చిన్న గాజు గిన్నెల్లో పెంచడం వల్ల కొద్దికాలానికే మరణిస్తాయనే అపోహ ఉంది. కానీ, విశాలమైన, ఫిల్టర్ సౌకర్యం ఉన్న ట్యాంకుల్లో



సరైన ఆహారం అందిస్తే ఇవి 10 నుంచి 40 ఏళ్ల వరకు కూడా జీవించగలవు. రికార్డుల ప్రకారం ఒక గోల్డ్ ఫిష్ ఏకంగా 43 ఏళ్లు బతికింది.

### పదేళ్లకు పైగా తోడుండే మరిన్ని చేపలు

పెంపుడు జంతువులతో యజమానులకు ఉండే అనుబంధం గురించి తెలిసిందే. ఆస్కార్ చేపలు ఈ విషయంలో ముందుంటాయి. ఇవి చాలా తెలివైనవి, తమ యజమానులను గుర్తుపట్టి, ఆహారం కోసం ఎదురుచూస్తాయి. చిన్న సైజులో దొరికినా, ఇవి త్వరగా పెద్దవిగా పెరుగుతాయి కాబట్టి పెద్ద ట్యాంకులు అవసరం. సరైన సంరక్షణతో ఇవి 20 ఏళ్ల వరకు జీవిస్తాయి. అలాగే, అందంగా, ఆకర్షణీయంగా ఉండే ఏంజెల్ ఫిష్ 15 ఏళ్ల వరకు, చలాకీగా ఉండే క్లౌన్ లోచ్ చేపలు 25 ఏళ్ల వరకు జీవించగలవు. క్లౌన్ లోచ్ చేపలు గుంపులుగా ఉండటానికి ఇష్టపడతాయి. వీటితో పాటు, స్టర్జియన్ వంటి కొన్ని జాతులైతే 100 సంవత్సరాలకు పైగా జీవిస్తాయి. అయితే, ఇవి భారీగా పెరగడం వల్ల సాధారణ హోమ్ అక్వేరియంలకు సరిపోవు. ప్లెకోస్టోమస్ (ప్లెకో), డిస్కస్ ఫిష్, ఆఫ్రికన్ సిక్లిడ్స్ వంటివి కూడా 10 నుంచి 20 ఏళ్లకు పైగా జీవిస్తాయి. అంతిమంగా, చేపల ఆయుష్షు అనేది మనం వాటికి అందించే సంరక్షణ, వాతావరణంపైనే ఆధారపడి ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కేవలం అలంకార వస్తువులుగా కాకుండా, వాటిని ప్రాణం ఉన్న జీవులుగా భావించి శ్రద్ధ తీసుకుంటే, అవి చాలాకాలం మనతోనే ఉంటాయి.

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు




నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం- మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

# ఆవగింజంత పొత్తం.. ఆకాశమంత తత్వం


ఆర్.సి.కృష్ణ స్వామి రాజు గారు రచించిన 'యద్భావం తద్భవతి' ఆధ్యాత్మిక కథల పుస్తకం చదివిన తర్వాత కలిగిన అనుభూతిని గురించి చెప్పాలంటే మాటలు సరిపోవేమో అనిపిస్తుంది. కేవలం 136 పేజీల ఈ చిన్న కథల పుస్తకాన్ని మనసుపెట్టి చదివితే మనిషి జీవన సరళిని మార్చేయగలదు. ఆధ్యాత్మికంలో వ్యక్తి వికాసాన్ని అద్భుతంగా చెప్పారు.

### చిన్న చిన్న పదాలతో కథ రాసి..

ఆధ్యాత్మికం అనగానే కొరుకుడు పడని వాక్యాలు, కఠినమైన అర్థం కాని పదాలు కనిపిస్తూ ఉంటాయి. దానికి భిన్నంగా చిన్న చిన్న పదాలతో కథ రాసి చాలా పెద్ద తత్వాన్ని బోధించారు. చిన్నపిల్లల నుంచి అందరూ తప్పకుండా చదవాల్సిన పుస్తకం ఇది. ఈ పుస్తకంలో రెండు మూడు మినహాయించి మిగతా కథలన్నీ సింగిల్ పేజీ కథలే. ఏ కథలో చూసుకున్నా రెండు లేదా మూడు క్యారెక్టర్ల సంభాషణ మాత్రమే ఉంటుంది. నాకైతే ఈ 60 కథల సంపుటిని చదవడానికి కేవలం రెండు గంటల సమయం పట్టింది. కథ ఏక బిగిన చదివేలోపే ముగింపు... "అరే అప్పుడే అయిపోయిందా, భలే బాగుందే" అన్న భావన. పుస్తకం పక్కన పడేసినా మూడు రోజుల వరకు ఆ కథలలోని పాత్రలు నాతో సంభాషిస్తున్న భావనే కలిగింది. ఈ పుస్తకంతో ప్రపంచ సర్వస్వం బోధపడింది అన్నంత ఆలోచన నాలో మొదలైంది.

### అనుబంధాలు శాశ్వతమనుకుంటేనే...!

ఎగిరిపోవడం చిలక నైజం కథలో రచయిత జీవితాన్ని గురించి చక్కగా చెప్పారు. ఈ దేహమనే పంజరం నుండి ప్రాణం అనే చిలక ఎప్పుడైనా ఎగిరిపోతుంది. ఈ దేహం అశాశ్వతం. ఆ మాత్రానికే ఉన్న ప్రశాంతతను వదిలి ఎప్పుడో పోయే ప్రాణం గురించి బాధపడుతూ కూర్చోవడం తగదంటూ పాఠకులందరికీ ఒక జీవిత పరమార్థాన్ని చెప్పారు. పడవ ప్రయాణం కథలో మనిషి జీవితాన్ని పడవ ప్రయాణంతో పోల్చారు. ప్రయాణం చేస్తున్న కాలంలో పడవపైకి అనేకమంది అతిధులు వస్తూ ఉంటారు. కాసేపటికే బంధువుల్లా దగ్గరవుతారు. మరి కాసేపటికి వెళ్లిపోతారు. మనం కూడా సమయం




వచ్చినప్పుడు దిగిపోతాం. జీవితం కూడా అంతే భూమ్మీదకి అతిథుల్లా వచ్చాం. వెళ్లిపోతాం. ఈ జీవిత ప్రయాణంలో ఎదురయ్యే వారితో అనుబంధాలు శాశ్వతమైనవని భావిస్తేనే సమస్య వస్తుంది. ఈ ప్రయాణంలో అనేక సుడిగుండాలు వస్తా ఉంటాయి. వాటిని గురించి చింతించాల్సిన అవసరం లేనే లేదు. అందరూ మనవారే అనుకుంటే జీవితం అతి మధురం. విభజన చేసి చూస్తే అది భయంకరం అంటూ యావత్ జీవరాశుల పట్ల ప్రేమ ప్రదర్శించాలి అనే సందేశాన్ని ఇచ్చారు.. తుంగ కథలో మనిషికి కష్టాలు వచ్చినప్పుడు నీటిలో ఉన్న తుంగను ఆదర్శంగా తీసుకోవాలంటారు రచయిత. నీటి ప్రవాహం పైకి వస్తుందే అని తుంగ బెదరదు. ఉన్నచోటే నిలబడి తన మనుగడ సాగిస్తుంది. కష్టం వచ్చినప్పుడు కూడా దాని గురించి ఆలోచిస్తూ కూర్చోకూడదు వాటిని అంగీకరించాలి ధైర్యంగా నిలబడాలి అంటూ మనిషి కర్తవ్యాన్ని గుర్తు చేశారు. కాల ప్రవాహంలో కష్టాలు కన్నీళ్లు శాశ్వతం కాదు సుఖసంతోషాలు కూడా ఉంటాయంటూ గుర్తెరిగేలా చేశారు. మనం ఏ ఆలోచనలు అయితే చేస్తామో అవే మనకు జీవితంలో దొరుకుతాయి. పదేపదే కష్టాల గురించి ఆలోచిస్తే కష్టాలే వస్తాయి. ఆనందాల గురించి ఆలోచిస్తే ఆనందాలే వస్తాయి. నీవు వేటిని పెంచుతున్నావో అవే మనతో ఉంటాయి అనే సారాంశంలో ఎగిరే పావురాలు కథను రాశారు. పావురాలకు మేత పెడుతూ ఉంటే అవి ప్రపంచంలో ఎక్కడ తిరిగినా మన దగ్గరకే వస్తాయి. అలాగే ఆ పావురాలు స్థానంలో మనం కష్టాలను ఊహించుకుంటే కష్టాలే మనతో ఉంటాయి. సుఖాలను ఊహించుకుంటే అవే ఉంటాయి అంటూ చక్కగా చెప్పారు.

### శరీరం బాడుగ పాత్ర

మనిషి జీవితం ఒక బాడుగ పాత్ర లాంటిది. పెద్ద ఫంక్షన్ సమయాల్లో వంట పాత్రను బాడుగ తెచ్చి వండి అందరికీ వడ్డిస్తాము. దాని పని అయిపోగానే వాటిని తిరిగి భద్రంగా తిరిగి ఇచ్చేస్తాం. అలాగే మనిషి శరీరం కూడా బాడుగ పాత్రతో పోల్చారు. బాడుగ పాత్ర అనే కథలో. మౌనానికి మించిన గొప్ప భాష ఈ సృష్టిలో మరేది లేదని తెలిపే కథ 'గొప్ప భాష'. ప్రతి ఒక్కరి జీవితానికి భగవంతుడు మాస్టర్ ప్లాన్ వేస్తాడంటూ చెప్పే మాస్టర్ ప్లాన్, అమ్మ ఒడి ఒక పెద్ద విశ్వవిద్యాలయం లాంటిది. అది దేవుడు ప్రసాదించిన ఆలయం అక్కడ నేర్చుకునేది మనిషి జీవితానికి తొలిమెట్టు అని చెప్పే అమ్మ ఒడి, ఈ శరీరం అశాశ్వతం అని తెలుసుకొని స్వార్థం అహం నాది అనే భావం వీడాలి అని తెలియజేసే చిల్లు కుండ, మనిషికి తెలిసింది సముద్రంలో చిన్న ఇసుకరేణువంత మాత్రమే, తెలియాల్సింది కొండంత ఉంది అంటూ మనిషి అహాన్ని తగ్గించే ఇసుక రేణువు, జీవిత పరమార్థాన్ని తెలియజేసే జీవిత పరమార్థం, సంపద మాయలో పడి జీవితాన్ని వృథా చేసుకున్న వాళ్ళందరికీ ముళ్ళు కర్రతో పొడిచి తట్టి లేపే ఉప్పు నీళ్లు తదితర ఆలోచింపచేసే కథలు ఇందులో ఉన్నాయి. కథలకు తగ్గట్టు చక్కని చిత్రాలు సమకూర్చి పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దారు. ఈ పుస్తకానికి శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ముందుమాట, కవర్ వెనక పేజీలో ప్రముఖ సినీ గేయ రచయిత భువనచంద్ర రాసిన మాటలు ప్రత్యేక ఆకర్షణలు..

# సంపాదకీయం

## ప్రజాస్వామ్య త్రాసులో మోదీ, ఇందిర

ఈ జూన్ తొలినాళ్లలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ తన దైనందిన ట్వీట్‌లలో ఏ11 అనే హ్యాష్ ట్యాగ్‌ను ఉపయోగించడం ప్రారంభించారు. అధికారంలో ఉన్నవారు వివిధ తప్పులు, పొరపాట్లు, నేరాలకు పాల్పడ్డారని ఆ పోస్టులలో ఆయన ఆరోపించారు. ఇందిరాగాంధీ విధించిన అత్యవసర పరిస్థితికి ఈ జూన్ ఆఖరివారంలో యాభై సంవత్సరాలు పూర్తవనున్న సందర్భాన్ని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం తప్పక ఉపయోగించుకుంటుందనే తెలివిడితోనే జైరామ్ రమేశ్ ఆ హ్యాష్ ట్యాగ్‌ను ఉపయోగించారు. తద్వారా, ఇందిర అమలుపరిచిన ఎమర్జెన్సీ రెండేళ్ల కంటే తక్కువ కాలంలోనే ముగిసిందని, మోదీ నిరంకుశాధికార పాలన ఒక దశాబ్దానికి పైగా విస్తరించి, కొనసాగుతోందని రమేశ్ అభిప్రాయపడ్డారు. ఇందిర ప్రధానమంత్రిత్వ కాలంలో నేను యుక్తవయస్కుడినయ్యాను. మోదీ ఏలుబడి రోజుల్లో వృద్ధాప్యంలోకి ప్రవేశించాను. నా వ్యక్తిగత అనుభవాలు, విద్యా విషయిక పరిశోధనల ఆధారంగా ఇందిర, మోదీ పరిపాలనా తీరుతెన్నులను తులనాత్మకంగా విశ్లేషించేందుకు ఈ కాలమ్‌ను ఉద్దేశించాను. రెండు భిన్న భావజాలాల నేపథ్యమున్న ఈ ఇరువురు ప్రధానమంత్రుల పరిపాలనల మధ్య ఐదు పోలికలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. తొలుత ప్రస్తావించవలసిన సామ్యం%-% ఇందిర వలే మోదీ సైతం రాజకీయ అధికారాన్ని తన వ్యక్తిపూజను పెంపొందించడానికి పూర్తి స్థాయిలో వినియోగించారు. పార్టీ, ప్రభుత్వం, రాజ్యం, జాతికి తానే సర్వస్వమని, వాటి మూర్తీభవించిన రూపమే తాను అన్న ప్రచారాన్ని ప్రోత్సహించారు. ఇందుకు పన్నుల రూపేణా ప్రజలు చెల్లించిన సొమ్మును విచ్చలవిడిగా వినియోగించారు. రెండోది%-%ప్రజాస్వామిక పాలనకు కీలకమైన రాజ్యాంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని బలహీనపరిచేందుకు ఇందిర వలే మోదీ సైతం దీక్షగా పనిచేశారు. 'నిబద్ధ న్యాయవ్యవస్థ' 'నిబద్ధ ఉద్యోగ స్వామ్యం' గురించి మొట్టమొదట మాట్లాడిన దేశ పాలకురాలు ఇందిర. మోదీ ఆ భావాలను అంగీకరించారుబీ తన సొంత రీతుల్లో అమలుపరిచారు. మోదీ లాంఛనంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించకపోయినప్పటికీ రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్యం పట్ల ఇందిర వలే నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. సత్యాలు, వాస్తవాలను వెల్లడించవద్దని పత్రికారంగాన్ని ఇందిర బెదిరించారుబీ అబద్ధాలు చెప్పాలని మీడియాను మోదీ బలవంతపెట్టారు. మూడవది%-% మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధాన మంత్రిని 'సమానులలో ప్రథముడు'గా పరిగణిస్తారు. అమెరికా అధ్యక్షుడు వలే మన ప్రధానమంత్రి సర్వాధికారాలు చెలాయించేందుకు ఆస్కారం లేదు. అయితే ఇందిర తన కేబినెట్ సహచరులతో చర్చలు, సంప్రదింపులతో కాకుండా ఏకపక్ష నిర్ణయాలతో పాలన చేశారు. అధికార బాధ్యతల నిర్వహణలో ఆమె కేవలం ఒకే ఒక్క వ్యక్తి సలహాలు తీసుకునేవారు, పాటించేవారు. ఆ ఏకైక వ్యక్తి తొలుత పీఎన్ హక్సర్ కాగా ఆ తరువాత సంజయ్‌గాంధీ. ఇందిర వలే మోదీ సైతం ఒకే ఒక్క వ్యక్తిని సంప్రదిస్తారు, అతడి సలహాలనే తీసుకుంటారు. ఆ ఒకే ఒక్కడు అమిత్ షా. షాను మాత్రమే మోదీ విశ్వసిస్తారు. అమిత్ షా సైతం తన బాస్ వలే అపారదర్శక, నిరంకుశ పాలనాపద్ధతులకు అనుకూలుడు. నాల్గవది%-% ఇందిర వలే మోదీ సైతం భారతీయ సమాఖ్య పాలనా విధానాన్ని నిస్సారం చేశారు. కాంగ్రేసేతర పార్టీల ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించేందుకు ఇందిర రాజ్యాంగ అధికరణ 356ను విచక్షణారహితంగా ప్రయోగించేవారుబీ పక్షపాత రహితంగా రాజ్యాంగ విధులు నిర్వర్తించాల్సిన గవర్నర్లను బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసేందుకు లేదా విధేయంగా చేసుకునేందుకు మోదీ సర్కార్ ఉపయోగించుకుంటోంది. ఐదవది%-% తన పాలనను సుస్థిరం చేసుకునేందుకు దేశ ప్రజలలో తీవ్ర జాతీయవాద భావోద్వేగాలను మోదీ రగిలించారు. భారతీయుల ఆకాంక్షలను తాను మాత్రమే నెరవేర్చగలనే భావాన్ని ప్రజల మనస్సుల్లో పాదుకొల్పేందుకు ఇందిర వలే మోదీ కూడా పార్టీని, రాజ్య వ్యవస్థను, మీడియాను పూర్తిగా ఉపయోగించుకున్నారు. శ్రుతిమించిన దేశభక్తిని రెచ్చగొట్టడం ద్వారా తనపై వస్తున్న విమర్శలు దురుద్దేశపూర్వకమైనవని, వాటి వెనుక విదేశీ ప్రభుత్వాల ప్రమేయముందని మోదీ పదే పదే ఆరోపిస్తుంటారు. ఈ విషయంలో ఇందిర మరింత ముందుకు వెళ్లి మహోన్నత దేశభక్తుడు లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌ను 'పాశ్చాత్య దేశాల ఏజెంట్' అని ఆరోపించారు. ఇందిర నియంతృత్వ పద్ధతులలో పాలించినప్పటికీ రాజ్యాంగం నిర్దేశించిన బహుళత్వ భారత్ భావనను మనసా వాచా కర్మణా సమర్థించారు. దేశ పౌరసత్వాన్ని భాష, మతం, జాతి పరంగా నిర్వచించని విశాల భావన అది. జవహర్‌లాల్ నెహ్రూ నిస్సందేహంగా నియమబద్ధమైన లౌకికవాది. ఆయన సైతం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఒక ముస్లిం నాయకుడు ముఖ్యమంత్రిగా నియమితుడు అయ్యేందుకు దోహదం చేయలేకపోయారు. తండ్రికి భిన్నంగా ఇందిర తన పాలనలో నలుగురు ముస్లిం నేతలను ముఖ్యమంత్రి పదవిలో నియమించారు. ఆపరేషన్ బ్లూస్టార్ అనంతరం సిక్కు మతస్తులు అయిన తన అంగరక్షకులను తొలగించేందుకు ఆమె నిర్ద్వంద్వంగా నిరాకరించారు. ఇందిరకు పూర్తిగా భిన్నమైన పాలకుడు నరేంద్ర మోదీ. మెజారిటీవాదాన్ని మినహాయింపులు లేకుండా విశ్వసించే నాయకుడు. సహచర స్వయం సేవక్‌ల వలే హిందూ రాష్ట్ర నిర్మాణానికి దీక్షాదక్షతలు చూపుతున్న పాలకుడు. ఆయన సంకల్పించిన హిందూ రాష్ట్రంలో దేశ రాజకీయాలు, సాంస్కృతిక విలువలు, పాలనా పద్ధతులు ఎలా ఉండాలో పూర్తిగా మితవాద హిందువులు మాత్రమే నిర్ణయిస్తారు, నిర్దేశిస్తారు. ఈ హిందూ రాష్ట్రంలో ముస్లింలే కాకుండా క్రైస్తవులు సైతం ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉండాల్సిందే.

# నాలుగు దశాబ్దాల అనంతరం రోదసి నుంచి భారతీయ స్వరం



మోగింది. మన వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతోపాటు అమెరికా, పోలెండ్, హంగేరీలకు చెందిన మరో ముగ్గురు వ్యోమగాములు స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో బుధవారం మధ్యాహ్నం సరిగ్గా 12.01 నిమిషానికి 28 గంటల అంతరిక్షయాత్ర ప్రారంభించారు. వీరు అంతరిక్షంలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు చేరుకుని 14 రోజులపాటు దాదాపు 60 పరిశోధనలు చేస్తారు. 'మేం భూకక్ష్యలో తిరుగుతున్నాం. భారత మానవ అంతరిక్ష కార్యక్రమం మొదలైంద'ంటూ శుభాంశు శుక్లా పంపిన సందేశం ఈ మొత్తం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న శాస్త్రవేత్తల్లో భావోద్వేగం కలిగించింది. ఎప్పుడో 1984లో రాకేష్ శర్మ అంతరిక్ష యాత్ర చేశాక భారత్ నుంచి మరొకరు వెళ్లటం ఇదే ప్రథమం. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. గంటకు 28,000 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఐఎస్ఎస్... ప్రతి 90 నిమిషాలకూ భూకక్ష్యలో ఒక రౌండ్ పూర్తిచేస్తుంది. ఆ కారణంగా మన శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు రోజూ 16 సూర్యోదయాలనూ, 16 సూర్యాస్తమయాలనూ వీక్షిస్తారు. వనిపై ఎలావున్నా అంతరిక్షంలో దేశాల మధ్య ఇంతవరకూ కొనసాగుతున్న సహకారానికీ, సమన్వయానికీ ఐఎస్ఎస్ ఒక ప్రతీక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా, రష్యా సంస్థ రోస్‌కాస్మోస్, జపాన్ సంస్థ జాక్సా, కెనడా అంతరిక్ష సంస్థ సీఎస్ఏలు ఉమ్మడిగా ఐఎస్ఎస్ నిర్మాణానికి ముందుకు కదిలాయి. అంతరిక్షంలో ప్రపంచ దేశాలన్నీ పరస్పరం సహకరించుకోవాలని, దాన్ని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించాలని, అక్కడి పరిశోధనతెలంగాణతో కేసీఆర్ బంధం అపురూపం'కన్ను ఏడుస్తుంటే, చేయి తుడుస్తుంది! ఆ చేతికి దెబ్బ తగిలితే, కన్ను ఏడుస్తుంది' అలాగే 'అలమటిస్తున్న తెలంగాణ ఆకలి దప్పులు తీర్చేందుకు అవిశ్రాంతంగా పరిశ్రమిస్తుంటారు కేసీఆర్. అలాంటి ప్రజా నాయకుడిని, అప్రయోజక పాలకులు అవమానిస్తుంటే ఆక్రోశిస్తూ, ఆగ్రహిస్తుంటుంది తెలంగాణ'. అందుకే అసూయపరులంతా గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఏకమై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా విడదీయలేని అనుబంధం 'కేసీఆర్-తెలంగాణ బంధం' అంటున్నది ప్రజానీకం. నాటి ప్రజా రాజకీయాలకూ-నేటి వ్యాపార రాజకీయాలకూ ఎంత తేడా? 'నాడు గోదావరి నీటి కోసం 'ధవళేశ్వరం' ప్రాజెక్టు నిర్మించిన 'కాటన్ దొర'ను అపర భగీరథునిగా కీర్తించారు. తమకు సాగు, తాగు నీరందించినందుకు దేశాంతర, ఖండాంతర వాసి అయినా పాలకులతో సహా, నిలువెత్తు విగ్రహం పెట్టి 'కాటన్ దొర'ను నేటికీ పూజ్యభావంతో స్మరిస్తున్నారు అక్కడి ప్రజలు. కృతజ్ఞత అంటే అదే. భారతీయ సంస్కృతి 'కృతజ్ఞత'ను ఉత్తమ సుగుణంగా పరిగణిస్తుంది. ఎందుకంటే? 'మానవాళిని ఉన్న స్థితి నుంచి ఉన్నతస్థితికి తీసుకువెళ్తుంది కృతజ్ఞత' అన్నారు శ్రీరామకృష్ణ పరమహంస. నేడు అదే గోదావరి జలాల కోసం 'కాళేశ్వరం' ప్రాజెక్టు నిర్మించిన కేసీఆర్‌ను 'అభినవ భగీరథుని'గా ప్రశంసిస్తున్నారు. ఎందుకంటే? నాటి భగీరథుడు ఆకాశం నుంచి గంగను పాతాళానికి దింపితే- ఈ అభినవ భగీరథుడు పాతాళం నుంచి గోదావరిని ఆకాశానికి ఎక్కించారు. కేసీఆర్ తెలంగాణ బిడ్డ. తెలంగాణ పిత. జలదాత. అయినా సరే, అలాంటి ప్రజా నేతను విచారణ పేరిట కమిషన్ ముందుకు పిలిపించి ఘోరంగా అవమానించారంటూ రగిలిపోతున్నారు తెలంగాణ ప్రజలు. 'కృతఘ్నత' అటే ఇదే కదా! భారతీయ సంస్కృతి 'కృతఘ్నత'ను నీచగుణంగా పరిగణిస్తుంది 'కృతఘ్నుల శవాలను కుక్కలు కూడా ముట్టవు' అని హెచ్చరిస్తున్నది మహాభారతం. అయినా సరే, వ్యాపార రాజకీయాలలో లాభానికే గానీ, కృతజ్ఞతకు తావుండదని నిరూపిస్తున్నారు నేటి పాలకులు. నేటి వ్యాపార ప్రపంచంలో, సనాతన ధర్మమంటున్న పార్టీతో సహా పాలక పార్టీలన్నీ భారత రాజకీయాన్ని 'డబ్బుతో అధికారం, అధికారంతో డబ్బు'గా మార్చేశాయి. తత్ఫలితంగానే, 'పుచ్చలపల్లి సుందరయ్య' అన్నట్టు నేడు దేశవ్యాప్తంగా 'అమ్ముకుతినే ఆశపోతులే' అధికార పీఠాల మీద అగుపిస్తున్నారు. 'ఏం చేసైనా అధికారాన్ని దక్కించుకోవటమే, ఆశపోతుల లక్ష్యం'. అందుకు వారి ఎత్తుగడలు. 'క్విడ్ ప్రోకో' అంటే, కార్పొరేట్ల నుంచి నోట్లు తీసుకొని, వాటితో ఓట్లు, సీట్లు కొనుక్కోవటం %-% గద్దెనెక్కాక ప్రభుత్వరంగ సంస్థలను, భూములను ఖనిజాలను కారుచౌకగా సదరు కార్పొరేట్లకు కట్టబెట్టడం. కుల, మత, భావోద్వేగాలతో మెజారిటీ ఓటర్లను సమీకరించుకోవటం. తమను దేశ భక్తులుగా, ప్రత్యర్థులను దేశ ద్రోహులుగా భ్రమింపజేయగల మీడియా, సోషల్ మీడియాలను పోషించటం. అలవిగాని హామీలు, అబద్ధపు వాగ్దానాలతో ఓటర్లను ఉక్కిరిబిక్కిరి చేయటం. హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నవారిని కేసుల్లో ఇరికించటం. నిలదీస్తున్న ప్రతిపక్ష నేతలపై, వ్యవస్థలను ఉసిగొల్పి, తమ మీడియాతో వాళ్లను అవినీతిపరులుగా హోరెత్తించటం. అలా ప్రజల దృష్టిని మళ్లించి పర్సంటేజీ, కమీషన్లతో జేబులు నింపుకోవటం. ఇవన్నీ కండ్లారా చూస్తున్న మాకు, ఆశపోతు పాలకుల నిర్వాకం ఇలాగే ఉంటుందని ఇప్పటికి బోధపడిందంటున్నారు తెలంగాణ ప్రజలు. అయితే, ఇలాంటి వ్యాపార రాజకీయ ఎడారిలోనూ, అరుదైన మానవీయ ఒయాసిస్సుల వంటి ప్రజానేతలూ కొందరున్నారు. వారిలో నిరంతర అధ్యయనశీలి, ప్రణాళికాబద్ధమైన ప్రగతిశీలనేత, భావితరాల గురించి యోచించే రాజనీతిజ్ఞుడైన కేసీఆర్‌ను ప్రముఖునిగా పేర్కొనవచ్చు. ఎందుకంటే, తెలంగాణ పట్ల భక్తి, ప్రజల పట్ల గల ప్రేమతో ప్రాణాలకు తెగించి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించటమే కాదు, ఆరు దశాబ్దాలుగా చీకటి వెలుగుల్లో, ఆకలి దప్పులతో అల్లాడుతున్న ఆకలి తెలంగాణను కేవలం ఎనిమిదేండ్లలో అన్నపూర్ణగా, వెలుగుల రాష్ట్రంగా రూపొందించారు. దటీజ్ కేసీఆర్. అందుకే 'కరోనా కష్టకాలం పోను, కేసీఆర్, బీఆర్ఎస్ ఎనిమిదేండ్ల పాలనలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రెండవ ప్రాంతం తెలంగాణ' అని ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్త సౌరభ్ ముఖర్జియా ప్రకటించారు. అది అక్షర సత్యమని నిరూపించింది 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' విడుదల చేసిన నివేదిక. దురదృష్టవశాత్తు నేడు మెజారిటీ మేధావులు, మీడియా, సామాజిక ప్రవాహాన్ని వీడి, లాభదాయక అధికార ప్రవాహాన కొట్టుకుపోతున్నారు. అందుకే తెలంగాణ ప్రజలు స్వీయ పరిశీలనకు పూనుకున్నారు. ప్రజా నేతల పాలనా ఫలితాలను రాజకీయ వ్యాపారుల పాలనా వైఫల్యాలను బేరీజు వేసుకుంటున్నారు. అందుకు ఆర్‌బీఐ, నీతి ఆయోగ్-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాధికారిక సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుంటున్నారు. అంతేకాదు, కేసీఆర్ హయాంలో ఆవిష్కరించిన 'ఎడ్యుకేషనల్ హబ్', 'ఐటీ హబ్', 'అపూర్వ శిల్పకళా క్షేత్రంగా యాదగిరి గుట్ట', 'అంబేద్కర్ విగ్రహ సమేత అధునాతన కళాత్మక సచివాలయం', తెలంగాణ తల్లికి అనన్య సామాన్య, అమూల్య అభరణాలుగా విరాజిల్లుతున్నాయన్నది, పర్యాటకుల, ప్రపంచ సుందరీమణుల ప్రశంస! 'ఇంతకూ ఇది హాలీవుడ్డా? తెలంగాణనా?' అన్నది సూపర్‌స్టార్ రజినీకాంత్ ప్రశంస. తెలంగాణను ప్రగతి పథాన కేసీఆర్ పరుగెత్తించిన తీరుతో ఈ గల్లీ టు ఢిల్లీ పాలకులు పోటీ పడలేరని అంటున్నారు తెలంగాణ ప్రజలు. డబుల్ ఇంజిన్ సర్కార్‌లు, ఈ గల్లీ టూ ఢిల్లీ పాలకులు ఎనిమిదేండ్లు కాదు గదా, ఎనిమిది దశాబ్దాలు ఏలినా, 'కేసీఆర్‌ను క్రాస్ చేయటం కాదు, కనీసం ఆయన దరిదాపుల్లోకి కూడా చేరుకోలేరు గాక చేరుకోలేరు' అంటూ తెలంగాణ రైతాంగమే కాదు, భారత రైతాంగమూ సవాలు చేస్తున్నది. ఎందుకంటే? 'డబ్బులు ఊరికే రావు' అన్నట్టు 'ఊకదంపుడు ఉపన్యాసాలతో అభివృద్ధి ఊడిపడదు', %-% ప్రజల సమస్యలేంటో? వాటికి పరిష్కార మార్గాలేంటో? స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి నాయకుడు. అందుకు సునిశిత పరిశీలన-నిరంతర అధ్యయనం- వివిధ రంగాల మేధావులతో చర్చల ద్వారా సమస్యల సాగరాన్ని మథిస్తే గాని పరిష్కారామృతం లభించదు. అలా నిర్విరామంగా సమస్యల సాగరాన్ని మథించిన కేసీఆర్, మన వంటి వ్యవసాయక చైనా అభివృద్ధికి 'డెంగ్‌సియావో పింగ్' ఎంచుకున్న ప్రగతి మార్గాన్ని ఆదర్శంగా స్వీకరించారు. 'డెంగ్' వలెనే బడ్జెట్‌లో అత్యధిక నిధులను వ్యవసాయ రంగానికి కేటాయించి గణనీయ వ్యవసాయాభివృద్ధినీ %-% తద్వారా విద్య, వైద్య, పారిశ్రామిక ప్రగతినీ %-% తద్వారా సాంకేతిక విద్య, సేవల రంగాభివృద్ధి దిశగా తెలంగాణను పరుగులు పెట్టించారు. అందువల్లనే ఆయన ప్రపంచంలోనే అత్యంత వేగంగా ప్రగతిని సాధించిన తెలంగాణ అధినేతగా దేశం దృష్టినే కాదు,

# రిటైర్డ్ ఉద్యోగులపై ప్రభుత్వం పగ



ఉద్యోగ వ్యతిరేక విధానాల అమల్లో జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ దశాబ్దాలుగా పోటీ పడుతున్నాయి. ఉద్యోగ వర్గాలు పోరాడి సాధించుకున్న పెన్షన్ హక్కులను కేంద్రం ఇటీవల తెచ్చిన నూతన ఆర్థిక చట్టం హరించివేస్తున్నది. ఆర్థిక చట్టం-2025లో కేంద్రం తీవ్రమైన మార్పులు తీసుకురావడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ చట్టం కారణంగా భవిష్యత్తులో డీఏ పెంపు, వేతన కమిషన్ (పీఆర్సీ) ప్రయోజనాలను రిటైర్డ్ ఉద్యోగులు అందుకోలేరు. పదవీ విరమణ తర్వాత తమ ప్రయోజనాలూ దెబ్బతింటాయని ఉద్యోగులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలను ఇవ్వాల్సిన బాధ్యత నుంచి కేంద్రప్రభుత్వం తప్పించుకుంటున్నది. కొత్త చట్టం ప్రకారం రిటైర్డ్ ఉద్యోగులకు వేతన సంఘం ప్రయోజనాలు, డీఏ పెంపుదల వర్తించవు. పెన్షన్ లేదా భత్యం విషయంలో భవిష్యత్తులో ఏవైనా సవరణలపై ప్రభుత్వ ఇష్టానుసారం నిర్ణయాలు ఉంటాయి. ఈ నిబంధనలను పెన్షనర్లు చట్టబద్ధంగా సవాలు చేయడానికీ వీలు లేకపోవడం శోచనీయం. ప్రస్తుతం 1972 పెన్షన్ చట్టం ప్రకారం పెన్షన్లు ఇస్తున్నారు. ఈ చట్టం ద్వారా రిటైర్డ్ ఉద్యోగులు ప్రయోజనాలను పొందుతున్నారు. అయితే, ఈ చట్టం అన్ని వర్గాల పెన్షనర్లకు వర్తించకపోయేది. దీనిపై గతంలో పలువురు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో 1982 సెప్టెంబర్ 17న జస్టిస్ వై.వి.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులందరినీ వారి విరమణ తేదీతో సంబంధం లేకుండా సమానంగా చూడాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. చివరిగా పొందిన జీతంలో 50 శాతానికి సమానమైన పెన్షన్, ఇతర ప్రయోజనాలు ఇవ్వాలని ఆ తీర్పులో కోర్టు ఆదేశించింది. దీంతో ఈ తీర్పు ఒక మైలురాయిగా నిలిచిపోయింది. అందుకే అప్పటి నుంచి సెప్టెంబర్ 17న 'పెన్షనర్ల దినోత్సవం' నిర్వహిస్తున్నారు. నాటి సుప్రీంకోర్టు తీర్పును ఆర్థిక చట్టం-2025 ఉల్లంఘిస్తున్నది. 8వ వేతన సంఘం, డీఏ పెంపుదల ఇప్పటికే ఉన్న పెన్షనర్లకు వర్తించదని కొత్త చట్టం స్పష్టం చేస్తున్నది. ఇకపై పెంపుదలకు 1972 పెన్షన్ చట్టం వర్తించదు. పెన్షన్లను లేదా అలవెన్సులను సవరించాలా, వద్దా అనే దానిపై ప్రభుత్వం స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటుంది. కొత్త విధానంలో కేంద్రం చేసిన మార్పులు ఉద్యోగ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆందోళనలను రేకెత్తించింది. ఉద్యోగులు ఎన్నటికైనా రిటైర్ అయ్యేవాళ్లే. వారికి కూడా రిటైరైన తర్వాత బెనిఫిట్స్ రావాల్సిందే. ఇది వారి చట్టబద్ధమైన హక్కు. కానీ, ఇప్పుడు ఈ హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నది. కాబట్టి ఉద్యోగులు, పెన్షనర్లు తమ హక్కుల సాధన కోసం ఐక్య కార్యాచరణ రూపొందించాలి. కేంద్రం తెస్తున్న ఆర్థిక బిల్లును ఉపసంహరించుకోవాలని పార్లమెంట్‌లో బిల్లు ప్రతిపాదించిన సందర్భంగా ప్రతిపక్ష నేత కేసీ వేణుగోపాల్ కోరారు. కానీ, ఈ బిల్లులో ఎలాంటి మార్పులు తీసుకురాలేదని, గత ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లునే ప్రవేశపెడుతున్నామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పడం గమనార్హం. 2004 సెప్టెంబర్ తర్వాత నియామకమైన ఉద్యోగి వేతనం నుంచి పది శాతం తీసుకొని, ప్రభుత్వం ఇచ్చే 14 శాతం కలిపి రిటైర్ అయ్యాక మొత్తం ఒకేసారి చెల్లిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. ఇది ఉద్యోగుల పెన్షన్ హక్కును కాలరాయడమే. ఎన్‌పీఎస్ విధానాన్ని రద్దు చేయాలని దశాబ్దాలుగా ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్నారు. కానీ ప్రభుత్వం స్పందించడం లేదు. ఉద్యోగుల ఆందోళనను పక్కదారి పట్టించేందుకు యూనిఫైడ్ పింఛన్ విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. 2004 తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులు ప్రస్తుత ఎన్‌పీఎస్‌లో కొనసాగాలా లేక యూపీఎస్‌లో చేరాలా అనే విషయంలో సందిగ్ధంలో ఉన్నారు. ఒక్కసారి యూపీఎస్‌లో చేరితే తిరిగి ఎన్‌పీఎస్‌లోకి వెళ్లే అవకాశం ఉండదు. యూపీఎస్‌లో చేరేందుకు కేంద్రం జూన్ 30 వరకు గడువు విధించింది. యూపీఎస్‌లో చేరిన ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత వేతనంలో సగం పింఛన్ రావాలంటే కనీసం 25 సంవత్సరాలు సర్వీస్ ఉండాలి. ఒక్క నెల ఉద్యోగి వాటా చెల్లించకపోయినా, పాక్షికంగా ఒక్క రూపాయి ఉపసంహరించుకున్నా పెన్షన్‌లో కోత విధిస్తారు. అలాగే 10 సంవత్సరాల సర్వీస్ ఉంటేనే దీనికి అర్హులుగా పరిగణిస్తారు. యూపీఎస్‌లో చేరిన ఉద్యోగులు 10 శాతం జమ చేస్తారు. 18 శాతం ప్రభుత్వం జమ చేస్తుంది. ఒకవేళ ఉద్యోగి తన అవసరాల కోసం నిధి నుంచి డబ్బులు తీసుకుంటే పింఛన్ తగ్గుతుంది. ఎన్‌పీఎస్‌లో 60 శాతం నిధిని వెనక్కి తీసుకునే అవకాశం ఉంటుంది. కానీ, యూపీఎస్‌లో ఆ వెసులుబాటు లేదు. ఉద్యోగ విరమణ అనంతరం ఇచ్చే డీఏపై స్పష్టత లేదు. ఒకవైపు పాత పెన్షన్ విధానం అమలు కోసం ఉద్యోగులు నిరసనలు చేస్తున్న సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉద్యోగుల్లో మళ్లీ ఆందోళన నెలకొన్నది. పెన్షనర్లు భవిష్యత్తు ప్రయోజనాలు పొందకుండా ఉండేందుకు నూతన చట్టాన్ని అమలు చేయడం ఉద్యోగుల పట్ల పాలకులు అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనం. కేంద్ర వేతన సవరణ అమలు చేయని రాష్ట్రాల్లోనూ అనివార్యంగా కేంద్రం విధానాలకు అనుగుణంగా మార్పులు చేయడం ఆందోళన కలిగిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మరీ దారుణం. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉంటే ఒక్కటే ఇచ్చి గొప్పలు చెప్పుకొంటున్నది. పీఆర్సీ అడిగే అవకాశం లేకుండా చేసింది. రిటైర్ అయ్యాక ఉద్యోగులకు రావలసిన పెన్షన్ సొమ్ము చెల్లించకుండా వేధిస్తున్నది. రిటైర్డ్ ప్రిన్సిపల్ సోమిరెడ్డి మృతిచెందడమే అందుకు నిదర్శ నం. మరోవైపు సీపీఎస్ ఉద్యోగుల వాటా, ప్రభుత్వ వాటా డబ్బులు ప్రాన్ అకౌంట్‌లో జమ చేయడం లేదు. ఈ డబ్బులన్నీ మళ్లీ ప్రభుత్వ ఖజానాకే తిరిగి వెళ్తుండ టం, వాటిని సర్కారు దారిమళ్లిస్తుండటం ఆందోళన కరం. ఆరునెలల తర్వాత ఇంకొక డీఏ ఇస్తామని ఊరిస్తున్నది. ఇలాంటి స్థితిలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రాథమిక సభ్యుల ప్రయోజనాల కోసం ఉద్యమించాల్సిన చారిత్రక అవసరం ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పెన్షన్ విధానాలపై కూడా పోరాటం చేయాలి.

# సంక్షోభంలో విమానయానం

2025, జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 275 మంది మరణించగా, ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘోర ప్రమాదం నేపథ్యంలో భారత విమానయాన రంగం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గ్రౌండెడ్ విమానాలు (కార్యకలాపాలు నిలిచిపోవడం), పైలట్లపై ఒత్తిడి, లోపభూయిష్ట ఇంజిన్లు, మౌలిక సదుపాయాల లేమి మధ్యన భారత్‌లో ప్రమాదాలు సర్వసాధారణంగా మారిపోయాయి. భారత విమానయాన రంగాన్ని వేధిస్తున్న అతిపెద్ద సవాళ్లలో ప్రాట్ అండ్ విట్నీ (పీ అండ్ డబ్ల్యూ) గేర్డ్ టర్బో ఫ్యాన్ ఇంజిన్ల నిరంతర వైఫల్యం ప్రధానమైనది. విమానాలు గ్రౌండ్ కావడానికి ఈ ఇంజిన్ల సమస్య ముఖ్యకారణం. ఈ సమస్య కారణంగానే గో ఎయిర్‌లైన్స్ (గో ఫస్ట్) విమానయాన సంస్థ ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్నది. 2024 ఆర్థిక సంవత్సరంలో తన ఫ్లీట్‌లోని సగానికి పైగా విమానాలను గ్రౌండ్ చేయాల్సి వచ్చింది. భారత్‌లో అతిపెద్ద మార్కెట్ వాటా కలిగిన ఇండిగో కూడా ఈ ఇంజిన్ సమస్యల బారినపడింది. 2025 జనవరి 30 నాటికి ఇండిగోకు చెందిన సుమారు 60-70 విమానాల కార్యకలాపాలు నిలిచిపోయాయి. పీ అండ్ డబ్ల్యూ కంపెనీకి చెందిన జీటీఎఫ్ ఇంజిన్లలో పౌడర్ మెటల్ కంటామినేషన్ కారణంగానే వీటిలో ఎక్కువ విమానాలు నిలిచిపోవడం గమనార్హం. క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ ప్రకారం.. 2025 మార్చి నాటికి భారతదేశ మొత్తం వాణిజ్య విమానాల్లో సుమారు 133 విమానాలు (16 శాతం) నేలకే పరిమితమయ్యాయి. 2016 మార్చిలో ఏ320 నియో విమానాలను తన ఫ్లీట్‌లో చేర్చుకున్న నాటి నుంచి ఇండిగో ఇంజిన్ల సమస్యలను ఎదుర్కొంటున్నది. ఈ రకం విమానాలు గాల్లో ఉండగా ఇంజిన్ సమస్య తలెత్తి అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వస్తున్నది. దీని నుంచి బయటపడేందుకు ఇండిగో క్రమంగా సీఎంఎఫ్ ఇంజిన్లకు మారుతున్నది. 2025 ఏప్రిల్ నాటికి ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్లతో నడిచే విమానాలు ఇండిగో ఫ్లీట్‌లో 30 శాతం కంటే తక్కువకు చేరుకున్నాయి. ఆ సంస్థ ఏ320 విభాగంలో ఈ రకం ఇంజిన్ విమానాలు 33.6 శాతం మాత్రమే ఉన్నాయి. ఈ కొత్త



విమానాల కోసం సీఎంఎఫ్ ఇంజిన్ల వైపే ఇండిగో మొగ్గుచూపవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. భారత విమానయాన రంగాన్ని తీవ్రంగా వేధిస్తున్న మరో సమస్య పైలట్ల కొరత. 2023 ఆగస్టులో 43 మంది పైలట్లు ఆకస్మాత్తుగా రాజీనామా చేయడంతో ఆకాశ ఎయిర్ కుదుపునకు గురైంది. పైలట్ల కొరత కారణంగా 2023 ఆగస్టులో 632 రూట్లను ఆకాశ రద్దు చేయాల్సి వచ్చింది. తత్ఫలితంగా 2023 జూలైలో 5.2 శాతంగా ఉన్న ఆకాశ దేశీయ మార్కెట్ వాటా ఆగస్టు నాటికి 4.2 శాతానికి పడిపోయింది. ఎయిర్ ఇండియా తాజా దుర్ఘటన గత విషాదాలను గుర్తుకుతెచ్చింది. 2010లో మంగళూరులో జరిగిన దుర్ఘటనలో 158 మంది మరణించారు. 2024 జూన్ 28న ఢిల్లీ విమానాశ్రయం టెర్మినల్-1లో ఒక భాగం కూలిపోయి ఒకరు మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. 2012లో కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ పతనం ఒక గుణపాఠంగా మిగిలిపోయింది. ఒకప్పుడు 27 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్న ఈ ఎయిర్‌లైన్స్ లగ్జరీ సర్వీస్ మోడల్ భారతదేశ మార్కెట్‌కు సరిపోలేదు. కింగ్‌ఫిషర్ రూ.9,000 కోట్లకు పైగా అప్పులు చేసింది. వేతనాలు చెల్లించడంలో, అప్పులను తీర్చడంలో విఫలమవడంతో 2012 అక్టోబర్‌లో ఈ సంస్థ లైసెన్స్ రద్దు అయ్యింది. జెట్ ఎయిర్‌వేస్ మరో విఫల కథ. 1993లో ప్రారంభమైన ఈ సంస్థ అప్పులు పెరగడం, ఇతర సంస్థల నుంచి పోటీని తట్టుకోలేకపోవడం, తక్కువ ఖర్చు వ్యూహం విఫలమవడంతో 2019లో కుప్పకూలిపోయింది. ప్రభుత్వ నియంత్రణలో ఉన్నప్పుడు ఎయిర్ ఇండియా సైతం నిరంతరం నష్టాలను చవిచూసింది. 2021 నాటికి ఈ సంస్థకు రూ.70 వేల కోట్ల నష్టాలు ఉన్నాయి. 2022 జనవరిలో టాటా గ్రూప్ రూ.18,000 కోట్లకు ఈ ఎయిర్‌లైన్‌ను కొనుగోలు చేశాక కొంత ఆర్థిక పురోగతి సాధించింది. ఎయిర్ ఇండియా తన ఫ్లీట్‌కు 104 విమానాలనూ జోడించింది. దీర్ఘకాలం గ్రౌండెడ్‌గా ఉన్న విమానాలను ఆకాశమార్గం పట్టించింది. 2023లో 470 కొత్త జెట్ల కోసం ఆర్డర్ కూడా ఇచ్చింది. ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ ప్రకారం.. భారతదేశం 2026 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా ఎదిగే అవకాశముంది. 2040 నాటికి 1.3 బిలియన్ల మంది భారత్‌లో ప్రయాణిస్తారని ఓ అంచనా. ఇప్పటికే విమానాల ఆలస్యం, రూట్ల రద్దు, టిక్కెట్ ధరలు అధికంగా ఉండటం, మెయింటెనెన్స్ సామర్థ్యం లేకపోవడం, నిపుణులు, పైలట్ల కొరత తదితర సమస్యలతో దేశ విమానయాన రంగం కొట్టుమిట్టాడుతున్నది. ఈ నేపథ్యంలో ఆపరేషనల్ క్రమశిక్షణ, భద్రతకు పెద్దపీట వేసే సంస్కృతి, ఆర్థిక వివేకం, కార్మిక అనుకూల

## జగన్‌కు దేవినేని ఉమా స్ట్రాంగ్ వార్నింగ్:

### చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలు తరిమి కొడతారు



విజయవాడ రూరల్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలు తరిమి కొడతారని జగన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన గొల్లపూడి గ్రామంలో (కార్తికేయ టవర్స్, అభినందన అపార్ట్మెంట్) ప్రజలను కలిసి, కూటమి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఒక్క ఏడాదిలోనే అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని ఆయన అన్నారు. జగన్ బెయిల్‌పై ఉన్న ముద్దాయిగా ఉంటూ చట్టాలను బెదిరించేలా బరితెగించిన చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. "జగన్ తండ్రి హయాంలో మా మీద పెట్టిన కేసుల కారణంగా మేము ఇప్పటికీ వాయిదాల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. పోలీసు, న్యాయ వ్యవస్థలను జగన్ రెడ్డిపై ఉన్న కేసులను త్వరితగతిన విచారించాలి" అని తెలిపారు. జగన్‌ను పిరికి వ్యక్తిగా అభివర్ణిస్తూ, "అసెంబ్లీకి కూడా రాలేని జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా కూడా పనికిరాడన్నారు. ప్రజాస్వామ్యాన్ని, కోర్టులను గౌరవించని వ్యక్తి ఆయన" అని విమర్శించారు. జగన్ వ్యూహకర్తలపై కూడా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. "జగన్ వ్యూహకర్తలు ఎవరు? అన్నం తింటున్నారా, గడ్డి తింటున్నారా? రాష్ట్రాన్ని ఒక్క ఛాన్స్ అని తగలబెట్టిన వైసీపీ, మళ్లీ సింగయ్య శవం మీద పేలాలు ఏరుకోవాలని చూస్తోందా?" అని ప్రశ్నించారు. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని, రాష్ట్రాన్ని మళ్లీ అస్థిరత్వంలోకి నెట్టే కుట్రలు చేస్తే ప్రజలు తిరస్కరిస్తారని దేవినేని హెచ్చరించారు. "మా రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారు? ప్రజలు మిమ్మల్ని తన్ని తరిమేస్తారు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి : తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో పాటు డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, రామ సుబ్బయ్య, ఆర్డీవో సువర్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..

(1)ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామం కు చెందిన ఎస్. వెంకట రాముడు తాను టోలుబొమ్మలాట కళాకారుడని తనకు రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా తోలుబొమ్మలాట కార్యక్రమం ఇప్పించాలని కోరి యున్నారు. (2)మడకసిరా మండలం టి డి పల్లి గ్రామానికి చెందిన శ్రీరామప్ప వృధ్యాప్య పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు. (3)కనగానిపల్లి మండలం , భద్రాపురం గ్రామం కు చెందిన ఏం. మనోష్మ రెడ్డి తన భర్త మానసిక స్థితి బాగులేక తప్పిపోయాడని, తన కుమార్తె కు 6 వ తరగతి కస్తూరిబా హాస్టల్ నందు సీటు. ఇప్పించవలసిందిగా కోరారు. ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి-60, పెనుకొండ-44, ధర్మవరం-41, మరియు కదిరి 27 వినతులు మొత్తం 172 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నది

## ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

అందుకనుగుణంగానే జేఎన్టీయూలో రతన్ టాటా ఇన్నోవేషన్ స్పోక్

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన

జేఎన్టీయూ వీసీ సుదర్శన్ రావుతో సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

జేఎన్టీయూలో ఏర్పాటవుతున్న స్పోక్ పై చర్చలు



అనంతపురం : ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జేఎన్టీయూలో ఏర్పాటు కాబోతున్న స్పోక్ సెంటర్ పై ఆయన వీసీ సుదర్శన్ రావ్ తో సమావేశమయ్యారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో వీసీతో స్పోక్ కు సంబంధించిన అంశాల గురించి చర్చించారు. ఇప్పటికే స్పోక్ కు ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది. సెంటర్ ఏర్పాటుపై ఎమ్మెల్యే దగ్గుపాటి చర్చించారు. ప్రధానంగా ఎక్కువ మంది యువతకు అవకాశం కల్పించే విధంగా ఈ సెంటర్ ఉండాలని ఆయన జేఎన్టీయూ వీసీని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047లో భాగంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జేఎన్టీయూలో ఒక స్పోక్ ను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్, స్టార్టప్‌ల ప్రోత్సాహం కోసం ఈ స్పోక్ ఒక కేంద్రంగా పనిచేయనుందన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం , ఉపాధి అవకాశాలను సృష్టించడం వంటివి జరుగుతాయన్నారు. ఈ ప్రాజెక్టులో గ్రీన్‌కో ఎనర్జీ , %ాచీ+జ , +ూ×ూ% , అవంతి గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు గవర్నింగ్ కమిటీలో భాగస్వాములుగా ఉన్నాయన్నారు. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అత్యంత కరువు జిల్లాగా ఉన్న అనంతపురంలో ఈ కేంద్రం ఏర్పాటు కావడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే దీని కార్యకలాపాలు కూడా ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# మాట ఇచ్చాం.. 6 నెలల్లో నెరవేర్చాం

ఉరవకొండ అభివృద్ధికి సేవకుడిగా పని చేస్తా..

ప్రజల ఆశీస్సులు మాకు ఇవ్వండి.. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తాం

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

ఉరవకొండ ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో పట్టణంలో ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కోసం ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



అనంతపురం, : ఉరవకొండ పట్టణంలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని గత ఎన్నికల్లో మాట ఇచ్చామని, ఆ మాటను నెరవేర్చి 6 నెలల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో సోమవారం పట్టణంలో ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కోసం ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకాన్ని మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జల్ జీవన్ మిషన్ కింద 22 కోట్ల రూపాయలతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకంలో భాగంగా 16.35 కోట్ల రూపాయల నిధులతో కూడేరు మండలం ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ వరకు నిర్మించిన తాగునీటి పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చామని, ఆ మేరకు 01.01.2025న పనులు మొదలుపెట్టి 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిస్తూ 6 నెలల్లో తాగునీటి పథకం పనులను పూర్తి చేశామన్నారు. ఉరవకొండ పట్టణ తాగునీటి సమస్యకు ఈరోజు పరిష్కారం లభించిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురి అయిన ఉరవకొండ పట్టణ తాగునీటి వ్యవస్థని గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గతంలో ఉరవకొండ పట్టణంలో 15 రోజులకి ఓ సారి నీళ్లు ఇచ్చే విధానం చూసామని, గత ఐదేళ్లలో ఒక మీటర్ పైప్ లైన్ కూడా వేయలేకపోయారన్నారు. పీఏబీఆర్ డ్యాం నుంచి ఉదిరిపికొండకు గతంలోనే పైపులైను వేస్తే, ఉదిరిపికొండ నుంచి దాదాపు 17 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈరోజు ఉరవకొండ సంపులోకి నీళ్లు తీసుకువచ్చామని, ఇక్కడి నుంచి పట్టణానికి నీటి సరఫరా చేస్తామన్నారు. ఉరవకొండలో ఎక్కడ చూసిన తాను చేసిన పనే కనిపిస్తుందని, గతంలో ఉరవకొండలో మూడవ ట్యాంకు కట్టింది తామేనన్నారు. పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేయడం రాష్ట్రంలోనే ఒక రికార్డు అన్నారు. పూర్తి స్థాయిలో నీళ్లు రావడానికి ఇంకా సమయం పడుతుందన్నారు. గతంలో తాము సిద్ధం చేసి ప్రణాళిక వేసిన పనులు కూడా ఐదేళ్ల కాలంలో చేపట్టలేదన్నారు. ఉరవకొండ ప్రజలు పనిచేసే వారికి పట్టం కట్టారని, ఇవాళ మంచి ఫలితాలు చూస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో పరిశుభ్రతపై దృష్టి పెడతామని, తర్వాత ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం లాంటి అనేక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నేను ఎప్పుడు ఉరవకొండ అభివృద్ధికి సేవకుడిగా, మొదటి కూలీగా పని చేస్తానన్నారు. ఉరవకొండ పట్టణంలో అన్నా క్యాంటీన్ ని ఏర్పాటు చేస్తామన్నారు. ఉరవకొండలో ఇంకా చాలా చేయాల్సిన పనులు ఉన్నాయని, ప్రజల ఆశీస్సులు మాకు ఇవ్వండి.. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డిఈ సప్రిన్, ఏఈలు ఐజయ్య, దివ్య, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపీడీవో రామిప్రసాద్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అరటి పరిశోధన కేంద్రం స్థల పరిశీలన చేసిన

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. ఐ.ఏ.ఎస్.



అనంతపురం : అరటి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి మరియు పరిశోధన కొరకు పరిశోధన కేంద్రం ఏర్పాటు కొరకు జిల్లాలోని తాడిపత్రి మండలం తలారి చెరువు సర్వే నంబర్ 18 నందు అనుకూలమైన స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. ఐఏఎస్ సోమ వారం ఢిల్లీ నుంచి విచ్చేసిన బిబిఎస్ఎస్ఎల్ ప్రతినిధి పరేష్ దేశాయ్ , రీస్ సెర్చ్ అండ్ డెవలప్మెంట్ ప్రతినిధి జయ ప్రకాష్, తెలుగు రాష్ట్రాల ప్రతినిధి ఇన్చార్జ్ తివారి మరియు అనంతపురం డివిజన్ రెవెన్యూ అధికారి కేశవ నాయుడు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. భారతదేశ కేంద్ర ప్రభుత్వం అధీనంలో పనిచేస్తున్న భారతీయ బీచ్ సహకారి సమితి లిమిటెడ్ ( బి బి ఎస్ ఎస్ ఐ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు వివిధ పంటల విత్తనాభివృద్ధి కొరకు మరియు ముఖ్యంగా అరటి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి మరియు పరిశోధన కొరకు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రతిపాదనలు పంపడం జరిగింది. అలాగే అనంత పురం జిల్లా నందు ఏర్పాటు చేయమని జిల్లా కలెక్టర్ కు సూచనలు జారీ చేసిన నేపథ్యంలో నేడు పలు గ్రామాల స్థలాలను పరిశీలించి కేంద్ర సంస్థకు అనుకూలమైన విధంగా భూములను కలెక్టర్ పరిశీలించారు. 50 ఎకరాలలో అరటి టిష్యూ కల్చర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత స్థల పరిశీలన అనంతరం భూమి ప్రతిపాదనలు తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రతినిధుల బృందం తో మాట్లాడుతూ ముఖ్యంగా కేంద్రం ఏర్పాటు లో భాగంగా ప్రభుత్వానికి భూ సేకరణ ప్రతిపాదనలు పంపవలసి ఉన్నందున ప్రస్తుత స్థలాల ప్రాంతాలలో నీటి సౌకర్యం విద్యుత్ సరఫరా, రోడ్డు వసతి, నేల సామర్థ్యం, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో అరటి టిష్యూ కల్చర్ కేంద్రం ఏర్పాటు అయితే ముఖ్యమైన ఆహార పంటగా మెరుగైన కణజాల కల్చర్ అరటి ఉత్పత్తితోపాటు రైతులకు నాణ్యమైన పరిశో దాత్మకమైన పంటమొక్కను అందించేందుకు వీలుంటుందని,తద్వారా అరటి పంట ఉత్పత్తి ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. అంతేగాక తాడిపత్రి ప్రాంతం నుండి అరటి పంట ఎగుమతి కొరకు రైల్వే సౌకర్యం కూడా ఉందని బృందానికి వివరించారు. రానున్న భవిషత్తు రోజుల్లో ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి తో పాటు ఉద్యాన పంట రైతులు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కలెక్టర్ పర్యటనలో తాడిపత్రి తాసిల్దార్ సోమశేఖర్, మండల సర్వేయర్ రామ్మోహన్, పలువురు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకటవ తేదిన ఇంటి తలుపుతట్టి పథకాలు ఇస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం

అందుకే ఏడాది పాలనపై ఎటు చూసినా హర్షం వ్యక్తమవుతోంది

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి

19వ డివిజన్ సాయినగర్ లో తొలి అడుగు- ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం

జిల్లాను ఆటోమొబైల్, సోలార్ హబ్ గా మారుస్తున్నామన్న దగ్గుపాటి



అనంతపురం అర్బన్ : అనంతపురం జిల్లాను ఆటోమొబైల్, సోలార్ హబ్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 19వ డివిజన్ సాయి నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చాలా చోట్ల ఒకటవ తేదీ పింఛన్ ఇంటికి వచ్చి అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తల్లికి వందనం ఇంట్లో ఉన్న అందరి పిల్లలకి వచ్చిందని కొందరు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. మరికొన్ని చోట్ల ఎమ్మెల్యే దగ్గుపాటికి కొన్ని విజ్ఞప్తులు కూడా చేశారు. సూర్య నగర్ కాలనీవాసులు మరువ వంక వలన ఇబ్బందులు పడుతున్నామని భారీ వర్షాలు వచ్చిన సమయంలో కాలనీలోకి నీరు వస్తోందని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ నడిమి వంక, మరువంక ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని త్వరలోనే పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. మరికొన్నిచోట్ల ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణాల గురించి విజ్ఞప్తులు చేయగా ఇవి కూడా ఈ ఏడాదిలోనే మొదలవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే కీలకమైన హామీలన్నీ నెరవేర్చి ప్రజల్లోకి వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోందన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాల మీద ప్రత్యేకించి హర్షం వ్యక్తమవుతోందన్నారు. తొలి ఏడాదిలోనే 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, 8.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పించారన్నారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం వలన 35వేల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. తాజాగా మరికొన్ని ఆటోమొబైల్ పరిశ్రమలు తీసుకొస్తున్నారని, సోలార్ ఇండస్ట్రీస్ కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలోనే అమరావతి, పోలవరం నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో కార్యక్రమాలు చేసినా చెప్పుకోలేకపోయామన్నారు. ఈసారి చేసిన వాటి గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ఇంకా నాలుగు ఏళ్లలో చేయాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయని ప్రజల నుంచి పూర్తి సహకారం అవసరమని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కార్పొరేటర్ బాలాంజనేయులు, డివిజన్ నాయకులు లక్ష్మీదేవమ్మ , ఓబుల్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జె ఎల్ మురళీధర్, రాయల్ మురళి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగవరం రవి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దిన్, కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి సీనియర్ నాయకుడు నాగన్న, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మున్వర్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు మనోహర్, మాజీ కార్పొరేటర్లు సరళ, మల్లెల దుర్గేష్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, డిష్ ప్రకాష్, దాడి మల్లికార్జున, సరిపోటి శ్రీకాంత్, రమాదేవి, వడ్డే భవాని, అయేషా, మణి రవి, గోళ్ళ సుధాకర్ నాయుడు, సుంకన్న, శ్రీనివాస్ గౌడ్, ఈడిగ నాగభూషణం, బెస్త పవన్ కుమార్, గంగవరం అంజి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మచ్చా దత్తరెడ్డి మెరుపు సెంచరీ

మచ్చా దత్తరెడ్డి 83 బంతుల్లో 100(నాటౌట్) పరుగులు 6 సిక్సర్లు, 11 ఫోర్లు

చిత్తూరు 455 ఆలౌట్ అనంతపురం 199/4



అనంతపురం : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సీనియర్స్ మల్టీడే మ్యాచ్ లో అనంతపురం జిల్లా జట్టు పోరాడుతోంది అనంతపురం, చిత్తూరు జట్ల మధ్య జరుగుతున్న పోటీ ఆసక్తిగా మారింది చిత్తూరు జిల్లా జట్టు భారీ స్కోరు చేసింది తర్వాత బ్యాటింగ్ చేసిన అనంతపురం జిల్లా జట్టు చిత్తూరు ఫాస్ట్ బౌలర్ల దాటికి అనంతపురం కుప్పకూలింది ఒక దశలో వరుసగా 4 వికెట్లు కోల్పోయిన అనంతపురం జిల్లా జట్టు రంజీ క్రీడాకారులు గిరీనాథ్ రెడ్డి మచ్చా దత్తరెడ్డి ఆదుకున్నారు ఇద్దరూ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో అనంతపురం జట్టు పోరాడుతోంది రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంకొక వికెట్ పడకుండా 199 పరుగులు చేసి ఆడుతుంది ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి మెరుపు సెంచరీతో మరోసారి తన బ్యాట్ ను ఝులిపించాడు మచ్చ దత్తారెడ్డి గ్రౌండ్ నలుమూలల ఫోర్లు సిక్సర్లు కొట్టి ఆకట్టుకున్నారు వన్డే మ్యాచ్ తరహాలో మచ్చ దత్తారెడ్డి బ్యాటింగ్ చేయడంతో చిత్తూరు జిల్లా జట్టు ఏమి చేయాలో దిక్కుతోచలేదు అనేకసార్లు చిత్తూరు బౌలర్లను మార్చిన మరలా ఒక వికెట్ కూడా చిత్తూరు తీయలేకపోయింది మచ్చా దత్త రెడ్డి కేవలం 83 బంతుల్లో 6 సిక్సర్లు, 11 ఫోర్లతో 100 (నాటౌట్) పరుగులు పూర్తి చేశాడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీడే క్రికెట్ మ్యాచ్ లు అనంతపురం ఆర్డీటీ క్రీడా ప్రాంగణంలోని అనంతపురం క్రికెట్ గ్రౌండ్లో అనంతపురం, చిత్తూరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ లో రెండోవ రోజు ఓవర్ నైట్ స్కోరు 316/3 బ్యాటింగ్ కు వచ్చిన చిత్తూరు 115.2 ఓవర్లలో 455 పరుగులు చేసి ఆలౌట్ ఆయింది. చిత్తూరు బ్యాటర్లు అభిషేక్ రెడ్డి (240) పృథిరాజ్ (132) పరుగులు చేశారు. అనంతపురం బౌలర్లు వినయ్ కుమార్ 4, దీపక్ 2, రాజుకుల్లాయ్యప్ప 2, ప్రదీప్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు అనంతరం మొదటి ఇన్నింగ్స్ ను ప్రారంభించిన అనంతపురం రెండోవ రోజు ఆట ముగిసే సమయానికి 44 ఓవర్లలో 199 పరుగులకు 4 వికెట్లను కోల్పోయింది. 73 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన అనంతపురం 5వ వికెట్ కు మచ్చా దత్తరెడ్డి, గిరీనాథ్ రెడ్డి కలసి 126 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు అనంతపురం బ్యాటర్ మచ్చా దత్తరెడ్డి 83 బంతులోనే 6 సిక్సర్లు, 11 ఫోర్లతో 100 (నాటౌట్) పరుగులు పూర్తి చేశాడు. చిత్తూరు బౌలర్లు శ్రీకాంత్ 2, సాయినాథ్, మాధవ్ చెరో ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

### నెల్లూరు 44 పరుగుల ఆధిక్యం

రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ లో నెల్లూరు, కడప మ్యాచ్ రెండోవ రోజు కడప ఓవర్ నైట్ స్కోర్ 47/1 బ్యాటింగ్ కు వచ్చిన కడప 69.1 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ ఆయింది దీంతో నెల్లూరు నెల్లూరు మొదటి ఇన్నింగ్స్ 44 పరుగుల ఆధిక్యం సాధించింది. కడప బ్యాటర్లు షైక్ అసిఫ్ 62, వంశీకృష్ణ 54 పరుగులు తీశారు నెల్లూరు బౌలర్లు భరత్ 4, అఖిల్ 3, మాధవ్ 2, సుతేజ్ రెడ్డి 1 వికెట్ తీసుకున్నారు. నెల్లూరు తన రెండో ఇన్నింగ్స్ లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 39 ఓవర్లలో 179/6 పరుగులు తీశారు రేవంత్ రెడ్డి 76, సుబ్రహ్మణ్యం 33 పరుగులు చేశారు. కడప బౌలర్లు షైక్ అరిఫ్ 3, షరీఫ్ 2, షైక్ మహమ్మద్ 1 వికెట్ తీసుకున్నారు. రేపు మూడవరోజు మ్యాచ్ కొనసాగుతుందని ఈ టోర్నమెంట్ ఈ నెల 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి భీమలింగారెడ్డి తెలిపారు

# ‘స్వర్ణ కడప’ స్థాపన అందరి బాధ్యత..!

**రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత**

**ముఖ్యమంత్రి ఆలోచనా విధానాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి పాటుపడతాం**



కడప, : స్వర్ణ కడప ఆవిష్కరణ బాధ్యత అందరిదీ అని, ఇందుకోసం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సామాజిక వేత్తలు ఐక్యంగా పనిచేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో.. స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన జిల్లాలో “స్వర్ణాంధ్ర - పీ4 ఫౌండేషన్” అమలుపై జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ... జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా.. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు పి4 ఫౌండేషన్ ద్వారా “బంగారు కుటుంబం-మార్గదర్శి” విధానాన్ని మాలుచేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోందని.. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం దిశగా వైఎస్ఆర్ కడప జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు.రాష్ట్ర ప్రగతిని ఆకాంక్షించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యంగా విజన్ రూపొందించారన్నారు. దీనిలో భాగంగా గ్రామాన్ని, మండలాన్ని, నియోజకవర్గాన్ని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించారన్నారు. పేదలను అన్ని విధాలా ఉన్నత స్థాయికి తీసుకచ్చేలా ధనికుల సాయం తీసుకునేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పేదలను బంగారు కుటుంబాలుగా, ధనికులను మార్గదర్శకాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కడపలో 70 వేల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించామన్నారు. వారిని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే బాధ్యత ఉద్యోగులు, ప్రజాప్రతినిధులదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయ సాధనకు ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలకు అండగా నిలిచే మార్గదర్శులను గుర్తించాలన్నారు.రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై... అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా పి4 ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “బెనగరు కుటుంబం- మార్గదర్శి” కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా మాలు చేయాలన్నారు. సమాజంలో పేదరికాన్ని సమూలంగా తుడిచిపెట్టేందుకు సామాజిక వేత్తలు, విద్యావేత్తలు, ఉద్యోగులు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారవేత్తలు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పథకాల అమలు విషయంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... వైఎస్ఆర్ కడప జిల్లా స్వర్ణాంధ్ర- 2047 కు జిల్లా లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఐదేళ్లలో జిల్లాలో చేపట్టవలసిన అభివృద్ధిపై పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి సంవత్సరం 15% అభివృద్ధి రేటును పెంచుకుంటూ పోతే.. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని 100% సునాయాసంగా చేరుకోవచ్చని తెలియజేశారు. సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో.. రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పి4 ఫౌండేషన్ ను ఒక సామాజిక బాధ్యతగా తీసుకుని.. జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్క అధికారి, ప్రజాప్రతినిధి, సామాజిక వేత్త, విద్యార్థులు, వ్యాపార వేత్త ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర ఏ2047 ఓ భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లా 5 ఏళ్ళ (2024-29) విజన్ ప్రణాళికకు సంబంధించి వివరాలను జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా ఆర్థిక ఆశయం ఆంధ్రప్రదేశ్ లక్ష్యం 2047 నాటికి తలసరి ఆదాయం రూ. 43,000 కోట్లతో 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఇది 15% వార్షిక వృద్ధిని లక్ష్యంగా చేసుకుందన్నారు. మొత్తం రాష్ట్ర పరిపాలనా యంత్రాల యొక్క చురుకైన ప్రమేయంతో డిసెంబర్ 13, 2024 న విజన్ పత్రం ఖరారు చేసి లాంచ్ చేయడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా ఆర్థిక వ్యవస్థ.. వ్యవసాయం, పరిశ్రమ మరియు సేవలు మొదలైన మూడు కీలక రంగాలచే నడపబడుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి దిశా నిర్దేశంతో.. జిల్లాలోని స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. సంపదను సృష్టించడం తోపాటు ఉద్యోగాలు సృష్టిస్తున్నామన్నారు. పి 4 అమలు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆరు నెలలుగా క్షేత్ర స్థాయిలో విస్తృత సర్వే, సమాచారం సేకరించి, పి 4ను తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నత ఆశయాలు, ఆలోచనలను సాకారం చేసే దిశగా అందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. బంగారు కుటుంబాలకు అవసరమైన అవసరాలను క్షుణ్ణంగా గుర్తించి, వారికి సహాయ సహకారాలు అందించే మార్గదర్శులను ఎంపిక చేయాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు.. వారి గ్రామాల్లోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆపన్నహస్తం అందించాలనే సదుద్దేశ్యంతో మార్గదర్శులు కూడా ముందుకొస్తే.. పి4 కార్యక్రమం 100 శాతం విజయవంతం చేయవచ్చని, స్వర్ణాంధ్రప్రదేశ్ ఆశయ సాధన సంపూర్ణం అవుతుందన్నారు.కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. విజన్ 2020 సృష్టికర్త చంద్రబాబునాయుడు అని, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారాలని కోరుకున్న విజనరీ నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి చేసుకుని.. ఒక ప్రక్క అభివృద్ధి, మరో ప్రక్క సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందజేస్తూ.. భవిష్య తరాల గురించి ఆలోచించే గొప్ప నాయకులన్నారు. పీ4 విధానాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు.జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఒక గ్రామంలో పుట్టి అక్కడే చదివి తిరిగి విదేశాల్లో స్థిర పడినవారు ఉండవచ్చు.. ఉన్నత స్థానంలో ఉన్నవారు కావచ్చు.. వ్యాపార రంగంలోఉన్నవారు కావచ్చు. మనం బంగారు కుటుంబాల కోసం ఏదైతే సర్వే చేశామో అది గ్రామీణ స్థాయి నుంచి వారి అవసరాలు ఏంటి ? వాళ్ళని ఈ రంగాల్లోనూ ముందుకు తీసుకురావాలి ? అన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పి 4 విధానం పెట్టారన్న విషయం అందరం గుర్తించుకోవాలన్నారు.ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి దేశానికి ఒక ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను తీర్చి దిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. అందులో నాధర్మ భాగస్వామ్యం కావాలన్నారు. బంగారు కుటుంబాలను ఎంపిక చేయడంతో పాటు ఈ బంగారు కుటుంబాలకు అవసరమైన సాయం అందించడానికి ముందుకు వచ్చే మార్గదర్శులను గుర్తించాలన్నారు. ఎంతో మంది స్థానికంగా ఉన్న వారితో పాటు ఎన్ఆర్ఐ లు వారి ఊర్లను అభివృద్ధి చేయడం కోసం ముందుకు రావడం శుభ పరిణామం అని, వీరి అందరి సహకారంతో పి4 సాధనకు చిత్తశుద్ధితో పని చేద్దామన్నారు.కార్యక్రమంలో ముందుగా.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. జిల్లాలో పి4 అమలుకు రూపొందించిన ప్రణాళిక అంశాలను పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు.ఈ సమావేశంలో జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, సీపీవో హజరతయ్య అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ ప్రత్యేకధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చైతన్య ప్రజ్వలనం





పద్యం ప్రాచీనం. ఎన్నికలు ఆధునికం. సాహితీ ప్రవీణుడైన కవి ఏనుగు నరసింహారెడ్డి ఈ రెండింటికీ తన కవితా ప్రతిభతో వారధి కట్టి ప్రజలను చైతన్య శిఖరపు అంచులదాకా నడిపిస్తాడు. ప్రజల భాషలో పద్యాలను సరికొత్తగా మెరిపిస్తాడు. తన తెలంగాణ మట్టితల్లి మాటల నుడికారపు సొంపులతో ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటు విలువను బోధపరుస్తాడు.‘ఏడుకోలల బాయి’ అనే ఎన్నికల శతకంలోకి పాఠకులను దింపి వారి హృదయాల్లో చైతన్య జల్లులను కురిపిస్తాడు. సాధారణంగా కవి కంటి ముందు కదలాడిన దృశ్యం, ఆ కవి అనుభవంలోని ఒక విషయ ప్రభావం పద్యం, కథ, కవిత లేదా ఇతర ఏదైనా సాహితీ రూపకంగా ఆవిర్భవిస్తుంది. అంతటితో ఆగిపోక ఆ సాహితీ రూపకం ప్రభావం సంఘం మీద కూడా పడుతుంది. తద్వారా అజ్ఞానావస్థలో ఉన్న ప్రజానీకంలో జ్ఞానాన్ని ప్రజ్వలిస్తుంది. కవిగా, ప్రజాసేవకుడిగా, అడిషనల్ కలెక్టర్గా ఎదిగిన క్రమంలో ఏనుగు నరసింహారెడ్డి తన అనుభవంలోకి వచ్చిన వివిధ అంశాల నుంచి వారిలో పెంపొందిన భావ సముదాయం శక్తివంతమైనది. అది కవి చుట్టూ ఉన్న సమాజానికి ఎంతో శ్రేయోదాయకమైనది. ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటూ ప్రజలకు, నాయకులకు సరైన దిశా నిర్దేశం చేస్తూ నూతన సమాజ నిర్మాణానికి మార్గం చూపిందీ ‘ఏడుకోలల బాయి’ ఎన్నికల శతకం. పారిశ్రామిక విప్లవం, జమీందారీ వ్యవస్థను పెకిలించింది. సమాజాన్ని అనేక విధాలుగా ముందుకు తీసుకువెళ్లింది. రాజులు, జమీందారుల కాలం పోయింది. రాజకీయ అధికారం ప్రజలకు, ప్రజలచే ఎన్నుకోబడిన వారి సొంతమైంది. వ్యవసాయరంగం నుంచి పారిశ్రామికరంగం వైపు మానవ వనరుల ప్రయాణం విస్తృతమైంది. పెట్టుబడిదారీ విధానానికి దారులు తెరుచుకున్నాయి. కాకపోతే ఇక్కడ ప్రజల కోసం ఎన్నుకోబడుతున్న ప్రజా ప్రతినిధులు పలురకాల పార్టీలకు చెంది ఉండటం ఫలితంగా ప్రజా ప్రభుత్వం, పార్టీ ప్రభుత్వంగా వ్యవహరించడం సర్వకాలావస్థల్లోనూ చూస్తూ ఉన్నాం. ఫలితంగా ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతున్నది. ప్రస్తుత వ్యవస్థలో ఎన్నికలు ఒక ఆట. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజల నెత్తిన కుచ్చుటోపీలు పెట్టి, వారిని లాలిస్తుందో, పాలిస్తోందో తెలియని సందిగ్ధకర రాజకీయ పరిస్థితులు నేడు నెలకొని ఉన్నాయి. ఆ ఆవేదనల నుంచి పుట్టుకొచ్చినదే ఈ ‘ఏడుకోలల బాయి’ ఎన్నికల శతకం. ఈ శతకంలో లేనిదేది ఎన్నికల్లో లేదు. ఒక్కో పద్యాన్ని చదువుకుంటూ పోవడం తప్ప ఇంకేదో కొత్తగా విశ్లేషించాలని విమర్శకుడికీ అనిపించదు. మచ్చుకు ఈ పద్యం చూస్తే%ౌ “ఓటరా! పరికించి ఒకసారి చూడరా/ అభ్యర్థి అనువాడి లభ్యచరిత/ పౌరుడా! క్యాండేటు పల్కులన్ ఆలించు/ సత్యమ్ము ఎంతొ? అసత్యమెంతొ?/ వారు జేసెడి గొప్ప వాగ్దానముల లిస్టు/ ఓర్పుగా చూడోయి తీర్పునివ్వ/ మాటకూ చేతకూ మాలావు దూరాలు/ పెట్టువాడిని కనిపెట్టి చూడు/ మనల జేరిన యపుడన్న మాట తీరు/ మనము వెళ్లిన వేళలో మడత బడుట/ లేని వాడెవ్వడో గాంచు లెక్కలేసి/ అతనికిచ్చేయి నీ ఓటు అదిరిపోవు!/ మాయమాటల హామీల మర్మమెరిగి/ గుర్తులేకుండా ఓటెట్ల గుద్దుతావు?/ ఓరి ఎంకన్న! దోస్తుగా! ఒర్లుబోతు!/ ఒక్కమాటన్న వినవార! తిక్కలోడ!” ఓటరుకు అందించాల్సిన చైతన్యాన్ని అక్షరమక్షరంలో కవి ఒలికించాడు. ఎన్నికలు వచ్చినయంటే నేతలు చెప్పే మాటలకు, చేసే వాగ్దానాలకు అంతూ పొంతూ ఉండదు. కానీ పౌరుడు వివేచించగలగాలని కవి భావించాడు. ఇలాంటి పద్యాలను చదువుతున్నప్పుడు, ఆ భావాన్ని నెమరువేసుకుంటున్నప్పుడు నరసింహారెడ్డిలో దార్శనికుడు, మానవవాది ఎం.ఎన్.రాయ్ కనిపిస్తారు. ఒక విధంగా కవి ఏనుగు కూడా ప్రజాభివృద్ధిని కాంక్షిస్తూ రెండు పార్టీలు చాలదా? ప్రజలు అభివృద్ధి పథంలో నడవడానికి అని ఉద్బోధిస్తాడు. సంఘ సంస్కరణను గట్టిగా సంకల్పిస్తూ నరసింహారెడ్డి రచించిన పద్యాలు పాఠకుల్లోనే కాదు, ఏలికల్లో నూ, ప్రజలందరి హృదయాల్లోనూ నిలిచిపోతాయి. ‘కవిత్వం కవిత్వం కోసం కాదు, అది సమాజ హితం కోసం అని నమ్మినవాడు’ అని నరసింహారెడ్డిని ఉద్దేశించి గుడిపాటి ప్రస్తావించిన మాటలు, ‘ఈ శతకం కవితా మ్యానిఫెస్టో’

# కామారెడ్డి గుంతల రోడ్ లో వరి నాట్లు నాటిన కాలనీవాసులు...

కామారెడ్డి, : తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు ముఖ్యమంత్రులు పోటీ చేసిన గడ్డ ఆది. రోడ్ ట్రాన్స్పోర్ట్ లో ఒక నేషనల్ హైవే మరియు ట్రైన్స్ సౌకర్యం కొన్ని సంవత్సరాల నుండి కలిగి ఉన్నాగాని కామారెడ్డి నియోజకవర్గం మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఎవరు గెలిచినా కానీ ఎవరు ఓడిపోయినా కానీ కామారెడ్డి నియోజకవర్గంలో మాత్రం అభివృద్ధి చెందడంలో మార్పు లేదు మాట పక్కన పెడితే ఎవరు గెలిచినా వారి అండర్గ్రౌండింగ్లకు డబ్బులు సంపాదించుకోవడమే నాయకుల లక్ష్యంగా కనిపిస్తుంది. చినుకు పడితే చిత్తడే అన్న చందంగా రహదారులు, గల్లి రోడ్లు దర్శనమిస్తున్నాయి. మొత్తం రోడ్డు నిర్మాణంలో విఫలమై పాత రోడ్లనే గుంతలకు పై పూతలు పెట్టి గుంటలను మట్టితో పోడుస్తున్నారు. ఇది గెలిచిన నాయకులకు సిగ్గుచేటు. గుంతలమయంగా ఉన్న రోడ్లలో వాహనాలు వెళ్లడం కూడా కష్టంగా మారింది, ఇక ప్రజలు దారి పొడవున బాటసారి నడక నడవాలంటే కూడా కష్టంగా మారింది. చినుకు పడి చిత్తడి కాగానే వర్షం నీటితో గుంతల మయంగా ఉన్న దారుల్లో కాలు పెట్టి ఎక్కడ నడవాలన్నా భయంగా వణికిపోతున్న జనం. నాయకులకు ఎలాగైనా బుద్ధి చెప్పాలన్న ఆలోచనతో కొందరు కాలనీవాసులు ఒక్క దగ్గర గుమికూడి కామారెడ్డి ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు ఇచ్చి వాటిలో ఒక్కటి కూడా నెరవేర్చకపోవడం అందులోను కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఒక్క రోడ్డు వేయకపోవడం కూడా గమనార్హం. కాలనీవాసులు గుంతల మయంగా ఉన్న అశోక్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డులో వరి నాట్లు తీసుకువచ్చి నాటారు. అంతేకాకుండా వరి నాట్లు నాటి రోడ్లు వేయమని నిరసనగా రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. సుమారు గంటపాటు వాహనాలు ఆగిపోయాయి. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇదే రహదారి గుంతల మయంగా ఉందని కళ్ళు మూసుకొని ప్రయాణిస్తున్నాడని కాలనీవాసులు విమర్శించారు. ప్రజలు కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేకు పలుమార్లు రోడ్లు, డ్రైనేజీలు వేయమని ఫిర్యాదు చేశామని, ఎమ్మెల్యే మాత్రం తప్పించుకునే సమాధానం చెప్తాడని అన్నారు. ఇంకొక విషయం ఏమనగా ఇదే గుంతల రోడ్డులో బిజెపి పార్టీకి చెందిన కౌన్సిలర్ అవధూత నరేందర్ ఉన్నాడని, కళ్ళు మూసుకొని రోజు ప్రయాణించడం తప్ప ఎమ్మెల్యే తో రోడ్డు వేయించే మొఖం లేదని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలకు సేవలు చేస్తామని ఏ మొహం పెట్టుకొని అడుగుతారని ఎమ్మెల్యే, కౌన్సిలర్లను కాలనీవాసులు దుయ్యబట్టారు. ఇకనైనా ఎమ్మెల్యే, కౌన్సిలర్ వెంటనే డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని తెలిపారు. లేకపోతే వారి ఇంటి ముందు వరి నాట్లతో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్కల ప్రభాకర్ యాదవ్, జగదీష్ యాదవ్, లోలపు శ్రీనివాస్, గంగారం యాదవ్, దినేష్ రెడ్డి, నరేందర్, రాజేష్, శ్రీనివాస్, తాహెర్, దేవదాస్, ఎల్లేష్, కాలనీ మహిళలు, తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లాలో పూజారుల సమావేశం...



కామారెడ్డి, : సోమవారం నాడు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలోని పోతూరి ఆంజనేయస్వామి దేవాలయంలో దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ విజయరామారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ విజయరామారావు మాట్లాడుతూ అర్చకుల సమస్యలు నాకు బాగా తెలుసని, ఎందుకంటే నేనుఒక బ్రాహ్మణుడిని అని తెలిపారు. పూజారుల జీవితాలు కత్తి సాము లాగా పని చేయడం, బ్రతుకుదెరువుకు చాలి చాలని జీతం, కుటుంబ భారం ఒత్తిడి ఉంటుందన్నారు. మునుపటిలా కాకుండా ఇప్పుడు కొన్ని రాయతీలు కల్పించి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుంది. ప్రభుత్వాన్ని మనం జీతాలు ఎక్కువగా ఇవ్వమని అడగడం తప్పు కాదని దానికి తగ్గ పని కూడా చేయాలన్నారు. ప్రజలు ఎవరితో ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ధూప దీప నైవేద్య పూజారులకు త్వరలో ఐడి కార్డ్స్ అందిస్తామని అన్నారు. ధూప దీప నైవేద్య రాష్ట్ర నాయకులు కృష్ణమాచర్యులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్నో సార్లు అర్చకుల సమస్యలను తెలియజేశామని అన్నారు. ధూప దీప నైవేద్య రాష్ట్రవర్గ సభ్యులు శీర్లవంచ కృష్ణమాచర్యులు వారి పాఠశాల శిష్యులతో పెద్దలను ఆహ్వానం మరియు జ్యోతి ప్రజ్వలన, ప్రముఖులకు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాచప్ప మాట్లాడుతూ అర్చకులకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని అన్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన పూజార సమస్యలన్నింటినీ శక్తిమేర పరిష్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, కార్యవర్గం, మండలాల కార్యవర్గం, రెండు జిల్లాల పూజారులు, 550 మంది అర్చకులు పాల్గొన్నారు.

# రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారు

**అమరావతి, పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా సీఎం పని చేస్తున్నారు**

**సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**

**చిగిచెర్ల గ్రామంలో పరిశీలకులు నాగేంద్రతో కలిసి పర్యటన**

**తల్లికి వందనం పథకంపై గ్రామంలో మంచి స్పందన**





ధర్మవరం : తొలి ఏడాదిలో ప్రజలు చూస్తున్న అభివృద్ధి కొంతేనని.. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండలం చిగిచెర్ల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు నాగేంద్రతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి ఇంటి వద్ద శ్రీరామ్ కు మంచి స్పందన కనిపించింది. ప్రస్తుతం అమలవుతున్న పథకాల్లో దాదాపు అన్నీ అందుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. ముఖ్యంగా ఇంట్లో ఉన్న పిల్లలందరికీ 15వేల రూపాయల చొప్పిన ఆర్థిక సాయం అందిందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అదే సమయంలో కొందరు రేషన్ కార్డులు లేకపోవడం వలన పథకాలు అందడం లేదన్నారు. వీటిన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలన పై అంతటా హర్షం వ్యక్తమవుతోందన్నారు. తాము చేసింది చెప్పుకోవడానికి మాత్రమే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం లేదని.. ఇంకా చేయాల్సిన వాటి గురించి చెబుతూనే.. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని.. దీని వలన రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కుపోయిందన్నారు. కానీ ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఇప్పటికే పోలవరం పూర్తి చేసేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని.. ఈ ఏడాది కాలంలోనే అమరావతి నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. ప్రజలకిచ్చిన అన్ని హామీలు నెరవేర్చడంతో పాటు రాష్ట్రాభివృద్ధి చూస్తారని శ్రీరామ్ అన్నారు....

# సూది లేకుండానే రక్త పరీక్షలు.. ఏఐతో టెస్టులు.. వెంటనే రిపోర్టులు.. ఎక్కడో కాదు మన దగ్గరే..

భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. వైద్య శాస్త్రం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుంది. కంప్యూటర్ల నుండి మొబైల్ ఫోన్ల నుండి %జు, వీ=×% మెషీన్ల వరకు సాంకేతికత అభివృద్ధి, ఆధునిక అల్ట్రాసౌండ్, ల్యాబ్ పరీక్షలు చేయడంలో అద్భుతమైన కొత్త మార్గాలు శాస్త్రీయ ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. ఫోటోప్లెథిస్మోగ్రఫీ ద్వారా మొబైల్ లో ఫేస్ స్కానింగ్ ద్వారా 20 నుండి 30 సెకన్లలోనే టెస్టులు పూర్తవుతాయి. ఈ పరీక్ష విధానాన్ని మొదట నిలోఫర్ లోకి అందుబాటులోకి తెచ్చి నెక్ట్స్ మహారాష్ట్ర లో ప్రవేశపెడుతున్నాని సంస్థ నిర్వాహకులు తెలిపారు. నిలోఫర్ ఆసుపత్రిలో పిల్లలకు, గర్భిణులకు ఇలాంటి టెస్టుల ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిలోఫర్ వైద్యులు తెలిపారు. ఇది పిల్లలు, గర్భిణీ స్త్రీలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. భారతదేశంలో ఈ పరివర్తనాత్మక కార్యక్రమంను అందుబాటులోకి వచ్చింది. అమ్మత్ స్వస్త్ భారత్తో ఆరోగ్య పర్యవేక్షణ ఇక సెల్ఫీ తీసుకున్నంత సులభం. మొబైల్ ఫేస్ స్కానింగ్ టెక్నాలజీ కీలకమైన ఆరోగ్య సమాచారాన్ని వేగవంతమైన రీతిలో అందిస్తుంది. దీనితో రక్తపోటు, హార్ట్ రేట్, హీమోగ్లోబిన్ ఏ1సి వంటివి తెలుసుకోవచ్చు. ఈ పరీక్షలు 20 -60 సెకన్ల లోనే పూర్తవుతాయి. త్వరలోనే ఈ సేవలను దేశంలో కూడా అందుబాటులోకి తీసుకురానున్నామని నిర్వాహకులు తెలిపారు.

# తరచుగా బాత్రూంలోకి పరిగెడుతున్నారా..? వామ్మో.. ఆ డేంజర్ వ్యాధుల లక్షణం కావొచ్చు..

నేటి బిజీ జీవితంలో.. మనం తరచుగా మన శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరిస్తాము. కానీ తీవ్రమైన వ్యాధులను సూచించే కొన్ని లక్షణాలు ఉన్నాయి. తరచుగా మూత్ర విసర్జన.. థైరాయిడ్ లక్షణాలు కూడా అలాంటి సంకేతాలే.. వీటిని తేలికగా తీసుకోవడం చాలా ప్రమాదకరం.. నేటి బిజీ జీవితంలో.. మనం తరచుగా మన శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరిస్తాము. కానీ తీవ్రమైన వ్యాధులను సూచించే కొన్ని లక్షణాలు ఉన్నాయి. తరచుగా మూత్ర విసర్జన.. థైరాయిడ్ లక్షణాలు కూడా అలాంటి సంకేతాలే.. వీటిని తేలికగా తీసుకోవడం చాలా ప్రమాదకరం. మీరు తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వచ్చినా.. అలాగే మీకు చాలా దాహం అనిపించినా.. ఇది యూరిన్ ఇన్ఫెక్షన్ కు సంబంధించిన సమస్య కావచ్చు. దీనికి అనేక కారణాలు, వ్యాధులు ఉండవచ్చు. రోజంతా తరచుగా మూత్ర విసర్జనకు ఏ వ్యాధులు కారణమవుతాయి.. వాటి ప్రధాన లక్షణాలు ఏమిటి..? వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఈ కథనంలో తెలుసుకోండి.. తరచుగా మూత్ర విసర్జన పలు వ్యాధులను సూచిస్తుంది.. అవేంటో తెలుసుకోండి.. డయాబెటిస్.. మాక్స్ హాస్పిటల్ డాక్టర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ.. మీరు రోజంతా తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తే.. మీకు చాలా దాహం వేస్తే, అది డయాబెటిస్ సంకేతం కావచ్చు. డయాబెటిస్లో, శరీరం గ్లూకోజ్ను సరిగ్గా ప్రాసెస్ చేయలేకపోతుంది.. దీని కారణంగా మూత్రపిండాలు ఎక్కువ మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. మూత్ర మార్గ సంక్రమణ మహిళల్లో ఇది చాలా సాధారణం అని డాక్టర్ రోహిత్ వివరించారు. తరచుగా మూత్ర విసర్జన చేయడం, మూత్ర విసర్జన చేసేటప్పుడు మంట లేదా నొప్పి, దుర్వాసనతో కూడిన మూత్రం, ఇవన్నీ %ఖు×% లక్షణాలు కావచ్చు. దీనికి చికిత్స చేయకపోతే, అది మూత్రపిండాలకు చేరుకుంటుంది. ప్రోస్టేట్ సమస్యలు పురుషులలో, ప్రోస్టేట్ గ్రంథి విస్తరించడం వల్ల మూత్ర నాళంపై ఒత్తిడి పెరుగుతుంది, దీని వలన తరచుగా మూత్రవిసర్జన జరుగుతుంది, ముఖ్యంగా రాత్రి సమయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అతి చురుకైన మూత్రాశయం ఈ స్థితిలో, మూత్రాన్ని బిగ పట్టుకోవడం కష్టం అవుతుంది. మూత్ర విసర్జన చేయాలనే కోరిక కొద్దిగా వచ్చినా,

## పసిడి ధర మళ్లీ పెరిగింది..!
## హైదరాబాద్‌లో తులం ఎంతంటే..?



బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. రికార్డు స్థాయికి ధరలు చేరగా.. ఇటీవల వరుసగా నాలుగు రోజులు తగ్గుతూ వచ్చి ఊరటనిచ్చాయి. తాజాగా బుధవారం మార్కెట్‌లో ధర మళ్లీ పెరిగింది. రూ.235 పెరిగి తులం ధర రూ.రూ.90,685కి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం ప్యూరిటీ బంగారం 10 గ్రాములకు రూ.235 పెరిగి రూ.90,235కి చేరింది. ఇటీవలి నష్టాల తర్వాత రిటైలర్లు తాజాగా కొనుగోలు చేయడంతో పసిడి ధరలు పెరిగినట్లుగా వ్యాపారులు పేర్కొంటున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో బలమైన ట్రెండ్ కారణంగా సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని పేర్కొన్నారు. ఇక వెండి ధర రూ.1,500 పెరిగి కిలోకు రూ.1,01,500కి చేరింది. మరో వైపు ప్రపంచ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ 0.16 శాతం పెరిగి ఔన్సుకు 3,024.96 డాలర్లకు చేరింది. పెట్టుబడిదారుల డిమాండ్, సురక్షితమైన పెట్టుబడి గోల్డ్‌కి డిమాండ్, ఈటీఎఫ్‌ల నుంచి బలమైన ఇన్‌ఫ్లో కారణంగా బుధవారం బంగారం స్వల్పంగా పెరిగింది. ఇక ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై కొత్త వాణిజ్య విధానాన్ని ప్రకటించనున్నారు. యూఎస్ సుంకాల నిర్ణయంపై అనిశ్చితి కారణంగా బంగారానికి మద్దతు లభిస్తుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ (కమోడిటీస్) విశ్లేషకులు సౌమిల్ గాంధీ తెలిపారు. సెక్యూరిటీస్, కమోడిటీ అండ్ కరెన్సీ, రీసెర్చ్ అనలిస్ట్-వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ ఈ వారం చివరలో విడుదలకానున్న యూఎస్ జీడీపీ, కోర్ పర్సనల్ కన్స్యూమ్ ఎక్స్‌పెన్షన్ ప్రైస్ ఇండెక్స్‌తో సహా కీలకమైన స్థూల ఆర్థిక డేటా కోసం మార్కెట్‌కు చెందిన వారంతా ఎదురు చూస్తున్నారన్నారు. రష్యా-ఉక్రెయిన్ పరిణామాలు సైతం విస్తృత ధోరణిని ప్రభావితం చేస్తాయని.. డిమాండ్‌ను పెంచుతుందని త్రివేది పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల గోల్డ్ రూ.81,950 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.89,400గా ఉన్నది. ఇక కిలో వెండి ధర రూ.1,11,000గా చేరింది.

## భారత్‌ను వీడేందుకే సంపన్నుల ఆసక్తి..!
## సర్వేలో షాకింగ్ విషయాలు..!



దేశానికి సంపన్నులు పలువురు భారత్‌ను వీడి ఇతర దేశాల్లో నివసించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కనీసం 22శాతం మంది సూపర్ రిచ్ ఇండియన్స్ మెరుగైన జీవన ప్రమాణాలు, సులభమైన వ్యాపార వాతావరణం తదితర కారణాలతో దేశాన్ని వీళ్లాలని కోరుకుంటున్నట్లుగా ఓ సర్వే షాకింగ్ విషయాలు వెల్లడించింది. ఈ సర్వే 150 మంది అల్ట్రా రిచ్ వ్యక్తులు (%ఖఎచీ×%)పై నిర్వహించారు. సర్వే ప్రకారం.. ఆయా సంపన్నులంతా గోల్డెన్ వీసా స్కీమ్‌ని దృష్టిలో పెట్టుకొని.. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూాజు%) లాంటి దేశాల్లో స్థిరపడాలని కోరుకుంటున్నారు. దేశానికి చెందిన ప్రముఖ అసెట్ మేనేజర్ కంపెనీ కొటక్.. ప్రైవేట్ కన్సల్టింగ్ కంపెనీ ఈవైతో కలిసి సర్వే నిర్వహించింది. వాస్తవానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం.. ప్రతి సంవత్సరం 25లక్షల మంది భారతీయులు ఇతర దేశాలకు వలస వెళ్తున్నారు. సర్వేలో పాల్గొన్న ప్రతి ఐదుగురు అల్ట్రా రిచ్ వ్యక్తుల్లో ఒకరు ప్రస్తుతం వలస వెళ్లే పనిలో కొందరు ఉండగా.. మరికొందరు వలస వెళ్లేందుకు యోచిస్తున్నారని సర్వే ఫలితాలు తెలిపాయి. ఇందులో చాలామంది తమ భారతీయ పౌరసత్వాన్ని నిలుపుకుంటూనే.. తమకు నచ్చిన దేశంలో శాశ్వతంగా నివసించాలని కోరుకుంటున్నట్లుగా సర్వే పేర్కొంది. మెరుగైన జీవన ప్రమాణాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, జీవనశైలిని కోరుకుంటున్నట్లుగా సర్వే పేర్కొంది. మూడింట రెండువంతుల కంటే ఎక్కువ మంది వ్యాపార కార్యకలాపాలు సులభతరం చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వారంతా వలస వెళ్లే నిర్ణయాన్ని 'భవిష్యత్ పెట్టుబడి'గా అభవర్ణించడంతో పాటు తమ పిల్లలకు మంచి ఉన్నత విద్యను అందించాలనే కోరిక కూడా వలసకు ప్రేరేపిస్తుందని సర్వే నివేదిక తెలిపింది. ఈ సందర్భంగా కొటక్ మహీంద్రా బ్యాంక్ చైర్మన్ గౌతమి గవాంకర్ మాట్లాడుతూ వలస వెళ్లే నిర్ణయాన్ని దేశం నుంచి బయటకు వెళ్లే మూలధనంగా చూడొద్దన్నారు. అలాంటి కార్యకలాపాలపై పరిమితులు విధించడం వల్ల ఓ వ్యక్తి తన నివాస స్థలాన్ని మార్చినప్పటికీ.. డబ్బు బయటకు వెళ్లదన్నారు. ప్రస్తుతం భారతీయ పౌరుడుద ఏశం నుంచి సంవత్సరానికి 2.50లక్షల డాలర్లు మాత్రమే తీసుకువెళ్లగలడని.. ప్రవాస భారతీయుడు మాత్రం మిలియన్ డాలర్లు తీసుకువెళ్లేందుకు అనుమతి ఉందన్నారు. ఇది పెద్ద ఎత్తున మూలధనం తరలింపు లేదని నిర్ధారిస్తుందన్నారు. వ్యవస్థాపకులు, వారి వారసుల కంటే నిపుణులు దేశం విడిచి వెళ్లేందుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారని సర్వే చెబుతున్నది. 36-40 సంవత్సరాలు.. 61 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తులు వలస వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారని పేర్కొంది. ఇక 2023 లెక్కల ప్రకారం.. అల్ట్రా రిచ్‌గా జాబితాలో 2.83లక్షల మంది భారతీయులు ఉన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి నికర విలువ రూ.25కోట్ల కంటే ఎక్కువ. వారి మొత్తం సంపద రూ.2.83లక్షల కోట్లుగా అంచనా. సర్వే ప్రకారం.. 2028 నాటికి ఈ సంఖ్య 4.3లక్షలకు పెరుగుతుంది. వారి సంపద రూ.359లక్షల కోట్లకు చేరనున్నది.

## శామ్ సంగ్‌కు షాక్ ఇచ్చిన కేంద్రం..
## ఏకంగా రూ.5,154 కోట్ల జరిమానా..!




దక్షిణ కొరియాకు ఎలక్ట్రానిక్స్ దిగ్గజ సంస్థ శామ్ సంగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. కంపెనీతో పాటు అధికారులకు 601 మిలియన్ డాలర్ల పన్నులతో పాటు జరిమానా విధించింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ.5,154 కోట్లు. టెలికాం పరికరాలకు సంబంధించిన దిగుమతి సుంకాన్ని తప్పించుకునేందుకు అవకతవకలకు పాల్పడిందన్న కారణంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతేడాది భారత్‌లో కంపెనీ సుమారు రూ.8,183 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా.. భారీ పన్ను, జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నది. అయితే, శామ్ సంగ్ టాక్స్ ట్రిబ్యునల్ లేదంటే కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉన్నది. శామ్ సంగ్ కంపెనీ నెట్‌వర్క్ విభాగం 'రిమోట్ రేడియో హెడ్' అనే డివైజ్‌తో పాటు పలు టెలికాం పరికరాలను దిగుమతి చేస్తున్నది. ఈ డివైజ్ 4జీ కమ్యూనికేషన్ వ్యవస్థలో మొబైల్ టవర్‌కు కీలకం. ఈ పరికరాలకు 10 నుంచి 20శాతం వరకు సుంకాలు విధించే అవకాశం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ, దిగుమతి సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఆయా పరికరాలను తప్పుగా వర్గీకరించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. 2018 నుంచి 2021 మధ్య దక్షిణ కొరియా, వియత్నాం నుంచి 784 మిలియన్ డాలర్ల (రూ.6,717కోట్లు) విలువైన పరికరాలు దిగుమతి చేసుకున్నా.. ఎలాటి పన్ను చెల్లించలేదని సంబంధిత వర్గాలు చెప్పాయి. కస్టమ్ సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు పత్రాలను సమర్పించిందని ప్రభుత్వ విచారణలో తేలింది. సదరు కంపెనీ వ్యాపార నీతి, పరిశ్రమ ప్రమాణాలను ఉల్లంఘించిందని కస్టమ్స్ కమిషనర్ సోనాల్ బజాజ్ పేర్కొన్నారు. లాభాలను పెంచుకునే ఉద్దేశంతో మాత్రమే శామ్ సంగ్ అవకతవకలకు పాల్పడిందని కస్టమ్స్ అధికారులు పేర్కొంటున్నారు. 2021లో కస్టమ్స్ అధికారులు ముంబయి, గురుగ్రామ్‌లోని శామ్ సంగ్ కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో పలు పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత కంపెనీకి చెందిన సీనియర్ అధికారులను కస్టమ్స్ విచారించింది. ఆర్‌ఆర్‌హెచ్ ట్రాన్సీవర్ కేటగిరిలో ఉందని.. అది కూడా సుంకాలకు లోబడి ఉందని ప్రభుత్వం పేర్కొంది. అయితే, కంపెనీ మాత్రం వ్యతిరేకించింది. ఆర్‌ఆర్‌హెచ్ ట్రానీవర్‌గా పని చేయదని, దాంతో టారిఫ్ మినహాయింపులకు అర్హత, దిగుమతి సుంకాలు విధించరాదని కంపెనీ వాదిస్తున్నది. ఈ క్రమంలోనే కంపెనీకి కేంద్రం ఏడుగురు శామ్ సంగ్ ఎగ్జిక్యూటివ్‌లకు రూ.694 కోట్ల వ్యక్తిగత జరిమానా, మరో రూ.4460కోట్లు కంపెనీకి పన్ను విధించింది.

# వరుస లాభాలకు బ్రేక్.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇటీవల వరుసగా ఏడు సెషన్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. యూఎస్ టారిఫ్ విధానాల్లో స్పష్టత లేకపోవడం.. చమురు ధరల పెరుగుదల.. ఇటీవల మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుండడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సెన్సెక్స్ 78,167.87 గరిష్ఠానికి చేరుకుంది. ప్రారంభంలోనే 150.68 పాయింట్లు లాభపడింది. ఆ తర్వాత సెన్సెక్స్ అమ్మకాలతో ఒత్తిడికి గురైంది. దాంతో ఒక దశలో 822.97 పాయింట్లు పతనమైంది. ఇంట్రాడేలో 78,167.87 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 77,194.22 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 728.69 పాయింట్లు తగ్గి.. 77,288.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 181.80 పాయింట్లు పతనమై.. 23,486.85కి చేరింది. నిఫ్టీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్, ఎంఅండ్ఎం, టైటాన్ కంపెనీ, బ్రిటానియా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, బీపీసీఎల్, యాక్సిస్ బ్యాంక్, అపోలో హాస్పిటల్, ఇన్ఫోసిస్, విప్రో నష్టపోయాయి. యూఎస్ వాణిజ్య విధానంపై అనిశ్చిత మధ్య పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కొన్ని దేశాలకు టారిఫ్ నుంచి మినహాయింపులు ఉంటాయని ప్రకటించారు. అయితే, ఈ విషయంలో స్పష్టత కొరవడింది. ఈ అస్పష్టత కారణంగా భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అస్థిరపరిచింది. గతవారంలో దలాల్ స్ట్రీట్‌లో ర్యాలీ కొనసాగింది. ఈ క్రమంలో గురువారం పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్ ఒత్తిడికి గురైంది. ఫలితంగా సూచీలు పతనమయ్యాయి. మరో వైపు డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి 6 పైసలు తగ్గి 85.78కి చేరింది. దీనికి తోడు వెనిజులా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో చమురు ధరలు బుధవారం భారీగా పెరిగాయి. భారత్ ముడి చమురును దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ముడి చమురు ధరలు పెరిగే అవకాశం ఉండడంతో భారత స్టాక్స్‌పై ప్రత్యక్షంగా ప్రభావం పడే అవకాశం ఉన్నది.

## బీజేపీ అనాలోచిత నిర్ణయాలు 1948 నాటి
# కంటే దిగజారిన భారతీయ ఎగుమతులు










అచ్చేదిన్ తీసుకొస్తామంటూ పదకొండేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తన అనాలోచిత నిర్ణయాలతో అన్ని రంగాలనూ అస్తవ్యస్తం చేసింది. రూపాయి పతనం కనిష్ఠ స్థాయికి చేరుకోగా, ఇప్పుడు ఎగుమతుల్లోనూ దేశం అట్టడుగునకు దిగజారింది. స్వాతంత్ర్య కాలం నాటికి అంతర్జాతీయ ఎగుమతుల్లో దేశ వాటా 2.2 శాతంగా ఉండగా, ప్రస్తుతం అంతకన్నా తక్కువ 1.6 శాతం నమోదైంది. ఏడున్నర దశాబ్దాల కిందటితో పోల్చిచూస్తే దేశీయ ఎగుమతులు దారుణంగా పతనమవడం గమనార్హం. మరి, 'మేకిన్ ఇండియా ' ఆడంబరం ఏమైనట్టు? 'విశ్వగురు భారత్' ఎందుకిట్ల మారినట్టు? (స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ ) : ఎగుమతులు ఎక్కువగా ఉన్న దేశం ఆర్థికంగా పుష్టిగా ఉంటుందంటారు ఆర్థిక నిపుణులు. ఎగుమతుల విలువ పెరిగితే.. అంతర్జాతీయంగా ఆ దేశానికి పరపతి పెరుగుతుంది. దౌత్య సంబంధాలు బలపడటంతో పాటు విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి. దేశీయంగా కంపెనీల సంఖ్య పెరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. అయితే, ప్రధాని నరేంద్రమోదీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అంతర్జాతీయంగా వివిధ అంశాల్లో దేశ పరపతి పడిపోతూనే ఉన్నది. కేంద్రంలోని బీజేపీ సర్కారు అనాలోచిత నిర్ణయాలతో తాజాగా దేశీయ ఎగుమతుల విలువ చరిత్రలో చూడనటు వంటి స్థాయికి దిగజారింది.

ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతం

కీలక రంగాల్లో ఎగుమతులు అంతకంతకూ పడిపోతున్నాయి. పెట్రోలియం, నేత వస్త్రాలు-దుస్తులు, సముద్ర ఉత్పత్తులు, ప్లాస్టిక్స్, రత్నాలు-ఆభరణాలు వంటి కార్మిక శక్తి అధికంగా ఉన్న రంగాలు తీవ్ర నైరాశ్యంలోకి కూరుకుపోయాయి. గత ఫిబ్రవరిలో ఆయా దేశాలకు భారత్ నుంచి జరిగిన ఎగుమతుల విలువ 36.9 బిలియన్ డాలర్లకు పడిపోయింది. నిరుడు ఇదే నెలతో పోలిస్తే ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతంగా రికార్డయ్యింది. ఏడాది వ్యవధిలో దేశీయ వస్తు ఎగుమతుల విలువ 4.5 బిలియన్ డాలర్ల మేర క్షీణించినట్టు తెలుస్తోంది. 1948లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2%గా నమోదవ్వగా.. 2025లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6%గానే రికార్డయ్యింది. అంటే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశీయ ఎగుమతులతో పోలిస్తే.. బీజేపీ ప్రభుత్వ హయాంలో వస్తు ఎగుమతుల వాటా మరింతగా పతనమైంది.

### మేకిన్ ఇండియా.. జోకిన్ ఇండియా

దేశీయ కంపెనీలను, ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తద్వారా ఎగుమతులను పెంచడానికంటూ 2014 సెప్టెంబర్ 25న 'మేకిన్ ఇండియా' పేరిట బీజేపీ సర్కారు ఓ ఆర్భాటపు కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. తయారీ రంగంలో ఏటా 12-14 శాతం వృద్ధిరేటును నమోదు చేస్తామని, 2022 నాటికి జీడీపీలో తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచి 10 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఊదరగొట్టింది. అయితే, పదేండ్ల అనంతరం 'మేకిన్ ఇండియా' 'జోకిన్ ఇండియా'గా మారినట్టు గణాంకాలను బట్టి అర్థమవుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 35,567 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) మూతబడినట్టు ఇటీవల ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రం పార్లమెంట్ వేదికగా సమాధానమిచ్చింది. 2019 జూలై నాటికి దేశవ్యాప్తంగా 6.8 లక్షల కంపెనీలు మూతబడ్డట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆ ఏడాది పేర్కొనడం తెలిసిందే. దీన్ని బట్టి రోజుకు సగటున దేశవ్యాప్తంగా 300 కంపెనీలు మూతబడుతున్నట్టు కార్మిక హక్కుల కార్యకర్తలు చెప్తున్నారు. మొత్తంగా మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన మేకిన్ ఇండియా అట్టర్‌ఫ్లాప్‌గా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### ఎగుమతుల వాటా ఇలా..

1947-48లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2 శాతం

2024-25లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6 శాతం

దేశీయ వస్తు ఎగుమతుల విలువ

2024 ఫిబ్రవరిలో 41.4 బిలియన్ డాలర్లు

2025 ఫిబ్రవరిలో 36.9 బిలియన్ డాలర్లు

ఏడాది వ్యవధిలో పతనం 4.5 బిలియన్ డాలర్లు

ఎగుమతులు పెరిగితే లాభమేంటి?

దేశ పరపతి పెరుగుతుంది.

అంతర్జాతీయంగా ప్రాతినిధ్యం దక్కుతుంది.

విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి.

దేశీయంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

దౌత్య సంబంధాలు బలపడతాయి.

చిన్న దేశాలే బెటర్

నేత వస్త్రాలకు సంబంధించి బంగ్లాదేశ్, వియత్నాం వంటి చిన్న దేశాలు ఎగుమతుల్లో ఏటా 6 శాతానికి పైగా వృద్ధి నమోదు చేస్తుంటే, మన దగ్గర వృద్ధిరేటు ఒక్క శాతం కూడా ఉండట్లేదు. వస్త్ర పరిశ్రమకు కేంద్రం ఆశించిన స్థాయిలో ప్రోత్సాహకాలు ఇవ్వట్లేదని వ్యాపారులు చెప్తున్నారు.

### ఒక్క శాతమూ దాటట్లేదు

పాదరక్షల రంగంలో ప్రపంచ వాణిజ్య విస్తరణ 5 శాతం దాకా ఉన్నది. అయితే, భారత్‌లో ఇది ఒక్క శాతం కూడా మించట్లేదు.

ఆర్థిక వ్యవస్థకు నష్టమే

కార్మిక శక్తి ఎక్కువగా ఉన్న రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించకపోతే, నిరుద్యోగం మరింతగా పెచ్చరిల్లవచ్చు. అదే జరిగితే, ఆర్థిక వ్యవస్థే అల్లకల్లోలమయ్యే ప్రమాదం ఉంది.

## కరెంటును స్టోర్ చేసుకుని క్యాష్ చేసుకోవచ్చు
# మార్కెట్లోకి కొత్త ప్రొడక్ట్.. ధర ఎంతంటే?




ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ప్యూర్ సరికొత్త రంగంలోకి అడుగుపెట్టింది. ఇళ్లలో, వాణిజ్య ప్రదేశాలలో, గ్రిడ్ స్థాయిలో ఉపయోగించే ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ 'ప్యూర్-పవర్' పేరుతో మార్కెట్‌లోకి తెచ్చింది. ఈ ఉత్పత్తులు విద్యుత్తును నిల్వ చేసి అవసరానికి తగినట్లు వాడుకోడానికి వీలు కల్పిస్తాయి. సాధారణ యూపీఎస్‌లలో ఉండే లెడ్ ఆక్సైడ్ బ్యాటరీలకు బదులుగా అత్యాధునిక లిథియం-అయాన్ బ్యాటరీలను ఉపయోగిస్తాయి. సౌర విద్యుత్తు వంటి సంప్రదాయేతర ఇంధన వనరుల నుంచి వచ్చే విద్యుత్తును అదనపు పరికరాలు లేకుండా నిల్వ చేయగలవు. ఉదాహరణకు, ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 'ప్యూర్-పవర్: హోం'ను వాడితే, ఇంటికి కావలసిన విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి అమ్మవచ్చు. నీతీ ఆయోగ్ సభ్యుడు, డీఆర్‌డీవో మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి.కె.సారస్వత్ మంగళవారం హైదరాబాద్‌లోని నోవోటెల్‌లో ఈ ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభించారు. ప్యూర్ సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నిశాంత్ దొంగరి మాట్లాడుతూ, "దేశమంతటా రానున్న 18 నెలల్లో 300 మంది డీలర్ల ద్వారా 'ప్యూర్-పవర్' ఉత్పత్తులను మార్కెట్ చేయనున్నాము" అని తెలిపారు. ఈ ఉత్పత్తులు యూపీఎస్‌లతో పోలిస్తే ఎన్నో విధాలుగా ప్రత్యేకమైనవని, నానో పీసీఎం మెటీరియల్ ద్వారా భద్రతను పెంచామని చెప్పారు. ప్రస్తుతం రెండు రకాలను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామని, గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే 'ప్యూర్-పవర్: గ్రిడ్'ను వచ్చే ఏడాది లాంచ్ చేస్తామన్నారు. ఇళ్లలో, అపార్ట్‌మెంట్లలో వాడేందుకు 'ప్యూర్-పవర్: హోం' 3 కిలోవోల్ట్ ఆంపియర్ (కేవీఏ), 5 కేవీఏ, 15 కేవీఏ సామర్థ్యాల్లో లభిస్తుందని, ధర రూ.74,999 నుంచి ప్రారంభమవుతుందని వివరించారు. దుకాణాలు, కార్యాలయాలు, టెలికాం టవర్స్ కోసం 25 కేవీఏ నుంచి 100 కేవీఏ సామర్థ్యం గల 'ప్యూర్-పవర్ కమర్షియల్'ను అందుబాటులోకి తెస్తున్నామని నిశాంత్ చెప్పారు. ఈ ఉత్పత్తులు డీజిల్ జనరేటర్ల అవసరాన్ని తగ్గిస్తాయని తెలిపారు. గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే మూడో ఉత్పత్తి 'ప్యూర్-పవర్: గ్రిడ్' 20 అడుగుల పొడవైన కంటెయినర్‌లో ఇమడగలదని, దీనిలో నాలుగు మెగావాట్ల విద్యుత్తును నిల్వ చేయవచ్చని వివరించారు. సోలార్ పార్కుల్లో దీనిని ఏర్పాటు చేస్తే, విద్యుత్తు డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో ఉత్పత్తి చేసిన విద్యుత్తును ఎక్కువ డిమాండ్ ఉన్న సమయంలో సరఫరా చేయడానికి వీలవుతుందన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఈ ఉత్పత్తులను బుక్ చేసుకోవచ్చని, నెలాఖరు నుంచి డెలివరీ మొదలవుతుందని తెలిపారు.

### దేశ అభివృద్ధికి కీలకం

2070 నాటికి కర్బన్ ఉద్గారాలను సున్నాస్థాయికి తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల్లో విద్యుత్తు వాహనాలతోపాటు 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులు ఎంతగానో ఉపయోగపడతాయని నీతీ ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ స్పష్టం చేశారు. 2030 నాటికి వాహనాల్లో 40 శాతం విద్యుత్తుతో నడిచేలా చేయాలని ప్రభుత్వం తీర్మానించిందని, కోటి ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సంకల్పించిందని వివరించారు. అయితే, ప్రస్తుతం దేశంలో విద్యుత్తు వాహనాల సంఖ్య ఇరవై లక్షలకు మించడం లేదని తెలిపారు. విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ కోసం గ్రిడ్‌ను వాడితే గ్రిడ్‌పై అధిక భారం పడుతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులకు ప్రాధాన్యత ఏర్పడుతోందని అన్నారు. బ్యాటరీల ధరలను తగ్గించేందుకు, మరింత సమర్థవంతమైన వాటిని తయారు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ సంస్థ సహ వ్యవస్థాపకుడు రోహిత్ వదేరా తదితరులు పాల్గొన్నారు.

## మీరు జుట్టుకు ఏ హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నారు..?
## జుట్టు స్థితిని బట్టి ఎలాంటి ఆయిల్‌ను వాడితే మంచిది..?



శిరోజాల సంరక్షణకు ప్రస్తుతం అందరూ ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్త్రీలే కాదు పురుషులు కూడా తమ కురులను అందంగా మార్చుకుంటున్నారు. అయితే అన్నీ బాగానే పాటిస్తుంటారు కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనే సరైన జాగ్రత్తలు తీసుకోరు. దీంతో జుట్టు సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాగే ఈ ఆయిల్ వల్ల చర్మం కూడా జిడ్డుగా మారుతుంది. ఇక కొందరు ఎప్పుడు పడితే అప్పుడే హెయిర్ ఆయిల్‌ను అప్లై చేస్తుంటారు. కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. అప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. మన జుట్టుకు అన్ని ఆయిల్స్ సరిపోవు. ఎలాంటి హెయిర్ ఆయిల్ ఎవరికి మేలు చేస్తుంది.. అన్న వివరాలను తెలుసుకుని అప్పుడు ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని బ్యూటిషియన్లు చెబుతున్నారు. ఇక ఎలాంటి ఆయిల్‌ను జుట్టుకు వాడితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొబ్బరినూనె..

సాధారణంగా కొబ్బరినూనెను అధిక శాతం మంది జుట్టుకు వాడుతుంటారు. ఇది జుట్టు కుదుళ్ల లోపలికి కూడా వెళ్లగలదు. దీంతో శిరోజాలకు పోషణ లభిస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల తలలో ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ కారణంగా చుండ్రు సమస్యతో బాధపడేవారు కొబ్బరినూనెను వాడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ నూనెలో మన జుట్టుకు అవసరం అయ్యే ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే విటమిన్లు ఇ, కెలతోపాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవన్నీ జుట్టుకు పోషణను అందిస్తాయి. కొబ్బరినూనెను జుట్టుకు వాడుతుంటే శిరోజాలు సుతి మెత్తగా మారుతాయి. శిరోజాల ఎదుగుదలకు కొబ్బరినూనె ఎంతో సహాయం చేస్తుంది.

### జొజొబా ఆయిల్..

మార్కెట్‌లో మనకు జొజొబా ఆయిల్ కూడా లభిస్తుంది. జొజొబా అనే మొక్కకు చెందిన గింజల నుంచి ఈ నూనెను తీస్తారు. ఈ మొక్కలు అమెరికాలోని ఎడారుల్లో పెరుగుతాయి. ఈ విత్తనాలను డీర్ నట్స్‌అని కూడా పిలుస్తారు. అమెరికన్లు తమ జుట్టుకు ఎక్కువగా జొజొబా ఆయిల్‌ను ఉపయోగిస్తుంటారు. జుట్టు బాగా పొడిగా మారిన వారు, తరచూ తలంతా పొడిగా మారుతున్న వారు ఈ నూనెను వాడాలి. జిడ్డు చర్మం అయ్యే వారు ఈ నూనెను వాడకూడదు. ఇక శిరోజాల సంరక్షణకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది జుట్టును మంచి కండిషనింగ్‌లో ఉంచుతుంది. గ్రీకులు ఆలివ్ ఆయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. జుట్టు బాగా పలుచగా ఉన్నవారు, జుట్టు బాగా రాలిపోతున్న వారు ఆలివ్ ఆయిల్‌ను వాడితే మేలు జరుగుతుంది. ఇది శిరోజాల పెరుగుదలకు కావల్సిన పోషణను అందిస్తుంది.

### ఆముదం..

మన పెద్దలు ఎంతో పూర్వం కాలం నుంచి ఆముదాన్ని జుట్టుకు ఉపయోగిస్తున్నారు. దీని వాసన కారణంగా చాలా మంది దీన్ని జుట్టుకు ఉపయోగించరు. కానీ దీన్ని తలకు మర్దనా చేసి 2 గంటల పాటు ఉండి తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఉంటుంది. ఆముదంతో ఇలా మసాజ్ చేస్తుంటే తలపై ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఆముదం జుట్టుకు పెట్టడం ఇష్టం లేని వారు ఇలా మసాజ్ చేస్తే చాలు. ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అలాగే బాదం నూనె కూడా జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జిడ్డు లేని నూనె. జిడ్డు చర్మం ఉన్నవారు ఈ నూనెను తలకు వాడాలి. ఇది జుట్టుకు అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. ఈ ఆయిల్‌ల ఓలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శిరోజాలను సంరక్షిస్తాయి. జుట్టును ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి. ఇలా జుట్టు రకం, చర్మాన్ని బట్టి ఎవరికి తగిన హెయిర్ ఆయిల్‌ను వారు వాడితే అన్ని రకాలుగా ప్రయోజనాలను పొందవచ్చు.

## క్షయను జయిద్దాం

క్షయ అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధి. నాలుగు వేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. ప్రతి మూడు నిమిషాలకు ఒక రోగి క్షయతో మరణిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం. నిర్లక్ష్యం. క్షయ ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకినప్పటికీ, ఇతర అవయవాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి, రోగులను దీర్ఘకాలం పాటు పీడించే ఈ ప్రాణాంతకమైన వ్యాధి పూర్వాపరాలను తెలుసుకోవడం తప్పనిసరి. మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్‌ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

**ఎలా వస్తుంది?**

ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్‌క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది. ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.


**వ్యాధి లక్షణాలు**

2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం.
సాయంత్రం, రాత్రి సమయాల్లో జ్వరం, చెమటలు పట్టడం.
అవాంఛనీయంగా బరువు తగ్గడం.
ఆకలి మందగించడం.
ఆయాసం, నీరసించిపోవడం.
దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.
ఎలా నిర్ధారిస్తారు?

తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.

**నివారణ సాధ్యమేనా?**


క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రందించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి. ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది. ఈ దశలో చికిత్స అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదు! ఈ మధ్యకాలంలో ఎండీఆర్, ఎక్స్‌డీఆర్ కేసుల సంఖ్య పెరుగుతుండటం బాధాకరం. కాబట్టి, క్షయ గురించి అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలు కూడా క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 40 శాతం కన్నా ఎక్కువ మంది వరకు టీబీ ఇన్ఫెక్షన్‌కు లోనైన వాళ్లు ఉంటారు. అయితే, ఇన్ఫెక్షన్‌కు గురైన వాళ్లందరికీ క్షయ రాదు. వాళ్లలో రోగ నిరోధక శక్తి తగ్గడం, తగిన పోషకాహారం తీసుకోని సందర్భంలో ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్‌ఐవీ), క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితుల్లో టీబీ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. సకాలంలో వ్యాధిని నిర్ధారించి, కచ్చితమైన మోతాదులో, పూర్తికాలం మందులు వాడితే టీబీని 6 నెలల్లో వంద శాతం నివారించవచ్చు.



**డ్రగ్ రెసిస్టెంట్ కేసులకూ మందులు**

డ్రగ్ రెసిస్టెంట్ కేసులకు అంటే మందులు వాడిన తర్వాత, వివిధ కారణాల వల్ల రెండోసారి టీబీ బారినపడిన రోగులకు ప్రస్తుతం మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. గతంలో డ్రగ్ రెసిస్టెంట్ కేసుల్లో కేవలం 30 శాతం మాత్రమే ఫలితాలు ఉండేవి. ఇప్పుడు 60 నుంచి 65 శాతం వరకు ఫలితాలు కనిపిస్తున్నాయి.

# వంతారా ఎంతో వింతేరా..!

















చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు. అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'! అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ా%అని అడిగింది తల్లి. 'అవునమ్మా నేను దాన్ని బాగా చూసుకుంటాను' అని చెప్పాడా పిల్లవాడు. అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి. మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం! వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి. అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది. క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ. వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి. ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి. కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా. వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. 'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!

# కలుపు మొక్కనెలా కలుపుకొని సాగడం?




'మన శత్రువులు వేర్వేరు రూపాలను తీసుకొని ఉండవచ్చు, కానీ మనం మారలేదు. మన పోరాటాలు మారలేదు. అదే డీఎంకే' అని కలైవానర్ అరంగంలో 2024, అక్టోబర్ 5న ఆ పార్టీ ఎంపీ తిరుచ్చి శివ రాసిన ఐదు పుస్తకాలను ఆవిష్కరించిన సందర్భంగా తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ సందేశమిచ్చారు. ప్రఖ్యాత వర్ధమాన సినీ నటుడు, ప్రగతిశీల వాది అయిన ప్రకాష్‌రాజ్ కూడా పాల్గొన్న ఆ సమావేశంలోనే చరిత్రను మార్చడానికి, పుకార్లను వ్యాప్తి చేయడానికి, అసత్యాల ఆయువు పెంచడానికి రాజకీయ శత్రువులు నిరంతరం చేసే ప్రయత్నాలను ఓడించడానికి సత్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంచడమే పరిష్కారమని కూడా అన్నారు. నిజమే, సాంఘిక దురాచారాలు, ఆత్మగౌరవం, తమిళ అస్తిత్వం అంశాలపై ఎటువైపు నుంచి దాడి ఎదురైనా, ఏ శక్తులతో తలపడాల్సిన సందర్భం ఎదురైనా డీఎంకే నిర్మాతలైన అన్నాదురై నుంచి కరుణానిధి వరకు పెరియార్ మార్గాన్ని మదిలో ఉంచుకునే జనాన్ని నడిపించారు. జస్టిస్ పార్టీ, ద్రవిడార్ కళగం అనుభవాల నుంచి తమిళనాడు రాష్ట్ర రాజకీయ అస్తిత్వం కోసం ద్రవిడ మున్నేట్ర కళగం చాలా స్పష్టమైన కార్యాచరణనే సుదీర్ఘకాలం ఆచరణాత్మకంగా నమ్ముకున్నది. దానివల్లనే ఒక ప్రాంతీయ పార్టీ ఏడున్నర దశాబ్దాల పాటు క్రియాశీలకంగా మనుగడ సాగించడమే కాదు రాష్ట్ర, దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన అధ్యాయాన్ని సంపాదించగలిగింది. అయితే తాజాగా స్టాలిన్ నేతృత్వంలో ఆ పార్టీ ప్రారంభించిన డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటంలో దక్షిణాది రాష్ట్రాల హక్కుల నినాదంతో పాటు ఎన్నికల రాజకీయాల్లో తమిళ ఏజెండాను భావోద్వేగ అంశంగా నిలబెట్టి, రాజకీయ విరోధులను నిలువరించాలనే డీఎంకే సహజమైన ఎత్తుగడ కూడా ఇమిడి ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. అయితే ఆ పార్టీ ఎత్తుకున్న డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటాన్ని, త్రిభాషా విధానానికి నిరసనగా వినిపిస్తున్న వాదనను యూజీసీ ప్రతిపాదనల వెనుక రాష్ట్రాల హక్కుల హననం వైఖరిని తేటతెల్లం చేయడాన్ని సమాఖ్య విధానాన్ని, రాజ్యాంగస్ఫూర్తిని విశ్వసించే వారెవరైనా సమర్థించి తీరవలిసిందే. అయితే, తమిళనాడు ప్రయోజనాలకు, ఆత్మ గౌరవానికి స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం బలమైన విరోధిగా నిలబడిన కాంగ్రెస్ పార్టీని కూడా తాజాగా ప్రతిపాదిస్తున్న పోరాట జట్టులో కలుపుకొని సాగాలనే అంశంపైనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాకుండా ఉండలేవు. ఆనాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని అన్యాయమైన విధానాల నుంచి ఇండిపెండెంట్ ఇండియాలో సుదీర్ఘకాలం తమిళనాడు రాష్ట్ర ప్రజలు ఎదుర్కొన్న దుఃఖపూరితమైన అనుభవాలకంటే ఎన్నో రెట్ల ఎక్కువ వేదనను తెలంగాణ రాష్ట్రం అనుభవించిందన్నది చరిత్ర చెప్తున్న సత్యం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్లు చెల్లనేరవని న్యాయస్థానాలు తప్పుపట్టడంపైనే పెరియార్ నిప్పుల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇప్పటికైనా మారిందా అంటే వెయ్యి జీవులను మింగిన రాబందు, మళ్లీ అవకాశం కోసం ఆవు మొహం పెట్టుకొని తిరుగుతున్న విధంగానే ఉన్నది. అందుకే మొన్నటికి మొన్న ఇండియా కూటమిలోనే ఉన్న ఢిల్లీ రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు పావులు కదిపి, బీజేపీ గెలుపునకు సహకరించింది. ఈ కుట్రను స్వయంగా రేవంత్ రెడ్డే బయటపెట్టాడు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కేజ్రీవాల్ పార్టీ ఓటమికి వ్యూహాలు పన్నిందే కాంగ్రెస్ పార్టీ అని బీరాలు పలికాడు. సిరా రాతలు ఆరకమునుపే దేశ రాజ్యాంగా న్ని బ్రాహ్మణ డాక్యుమెంట్‌గా వర్ణించి, ప్రత్యేక ద్రవిడనాడు దేశమే కావాలంటూ వేర్పాటు ఉద్యమాన్ని రగిలించాడు. దాంతో మొదటి ప్రధాని నెహ్రూ రాజీకి వొచ్చేలా, తొలి రాజ్యాంగ సవరణ జరిగేలా చేసి, స్వతంత్ర దేశంతో అడుగులు కలపడంలోనే హక్కుల పట్ల రాజీలేనితనాన్ని తమిళజాతి చూపించగలిగింది. అదే స్ఫూర్తితో 1949లో మొదలైన డీఎంకే, కాంగ్రెస్ పార్టీ అన్యాయమైన రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతూ, ఎట్టకేలకు 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి అధికారం హస్తగతం చేసుకున్న తొలి ప్రాంతీయ పార్టీగా చరిత్రలో నిలిచింది. ఇలా చాలా స్పష్టాతి స్పష్టంగా తొలి నాటనే తమ రాష్ట్ర ఆత్మగౌరవానికి రాజకీయ శత్రువు కాంగ్రెస్ పార్టీనే అనే కీలక అంశాన్ని సైద్ధాంతికంగా ద్రవిడియన్ భావజాలంలో మిళితం చేసి ప్రజలందరి హృదయాల్లో నాటగలిగింది. అయితే, 2014 నాటికే పూర్తిగా తమిళనాట కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా నిర్వీర్యం చేసి, డీఎంకే ఆశ్రిత సంస్థగా లొంగదీసుకోగలిగింది. అయితే డీఎంకే మూల సిద్ధాంతకర్తలైన పెరియార్, అన్నాదురై విశ్వసించిన ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం, రాష్ట్రాల ఆత్మ గౌరవం తదితర మౌలికమైన రాజ్యాంగ అంశాల పట్ల అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఒక తీరున, విపక్షంలో ఉన్న రాష్ట్రాల్లో మరో తీరున అపరిచితుడు సినిమాలో వలె భిన్న మొహాలతో ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీని కూడా రాష్ట్రాల హక్కుల సాధన పోరులో కలుపుకొని సాగాలనుకోవడంపై ఏకాభిప్రాయానికి రావడం కష్టం. కాంగ్రెస్ అనే కలుపు మొక్కను కూటమిలో పెట్టుకొని రాష్ట్రాల హక్కుల ఉద్యమాన్ని ప్రాంతీయ రాజకీయశక్తులు కొనసాగించడం ఏమిటనే ఆందోళన వ్యక్తమౌతున్నది. రాజ్యాంగానికి తూట్లు పొడవడంలో, సమాఖ్య స్ఫూర్తికి కళంకం తేవడంలో, కాంగ్రెసేతర గవర్నమెంట్‌లను కూలదోయడంలో, అంతెందుకు బడుగు వర్గాలకు అవకాశాలను దూరం చేయడంలో హస్తం పార్టీ అతి పెద్ద పాపాలపుట్టనే కదా? నంబుద్రీపాద్ నుంచి ఎన్టీఆర్ దాకా దక్షిణ భారతదేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూల్చివేసిందే కాంగ్రెస్ పార్టీ. డీలిమిటేషన్‌తో పాటు హిందీ భాష, యూజీసీ నిబంధనల వివాదంలో తొలి అడుగు వేసిందే కాంగ్రెస్ పార్టీ కేంద్ర సర్కార్లు. 1937లోనే నాటి మద్రాస్ ప్రెసిడెన్సీలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే, మూడేండ్ల పాటు ఉధృతంగా వ్యతిరేక పోరాటం నడిచింది. దానివల్లనే హిందీ, ఇంగ్లీష్‌లను అధికార భాషలుగా గుర్తించారు. మళ్లీ 15 ఏండ్ల తర్వాత హిందీని ఇదే కాంగ్రెస్ పార్టీ సర్కార్ జాతీయ అధికార భాషగా ప్రకటించే ప్రయత్నం చేసింది. అయితే తమిళనాడు వ్యతిరేకతకు జడిసి 1963 అధికార భాషా చట్టంలో హిందీతో పాటు ఇంగ్లీష్ ను చేర్చారు. అలాగే, 2009, 2011లో రాష్ట్రాల విద్యాహక్కులు హరించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిం ది. పశ్చిమబెంగాల్, తమిళనాడు నిరసించడంవల్లనే వెనక్కి తగ్గారు. ఇలాంటి ధోరణిలో బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే. అంతెందుకు రిజర్వేషన్ల కోసమే ప్రత్యేక ద్రవిడనాడు పోరాటం చేసిన తమిళనాడు రాష్ట్ర మేధావులు, నేతలకు.. ప్రత్యేక దేశం గా, అనంతరం ప్రత్యేక రాష్ట్రంగా వర్ధిల్లిన తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎలా దాడి చేసి, ఐదున్నర దశాబ్దాలు ఎలా అడుగడుగునా వంచించిందో చరిత్ర సాక్షిగా తెలియకుండా ఉండదు. తమిళనాడు కంటే తెలంగాణ, డీఎంకే కంటే బీఆర్ఎస్ ఎన్నో రెట్లు ఎక్కువ నిర్బంధాన్ని, నష్టాన్ని, కష్టాలను కాంగ్రెస్, బీజేపీల వల్ల అనుభవించాయి. ఎంతో వైవిధ్యమైన ఉన్నతమైన చరిత్రనూ, త్యాగాలనూ తెలంగాణ ప్రజలు పండించారు. కానీ, తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ నుంచి మంత్రివర్గ విస్తరణ వరకు, ప్రతి పైసా ఖర్చుపెట్టడం కోసం 37 సార్లు ఢిల్లీ వెళ్లి, గాంధీల అనుమతి తీసుకునే పరిస్థి తి ఏర్పడింది. ఇది త్యాగాల తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు బలితీసుకోవడం కాదా? ఇలా ఇంకా మారని, మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రాంతీయ రాజకీయ శక్తులను వేటాడుతామని కేజ్రీవాల్ ఉదాహరణతో తేటతెల్లం చేస్తున్న కాంగ్రెస్‌ను కలుపుకొని సాగడం వల్ల ప్రాం తీయ పార్టీలకు, రాష్ట్రాలకు ముప్పే. బీఆర్ఎస్, డీఎంకే తదితర పార్టీల పుట్టుక, సుదీర్ఘ పోరాటం, త్యాగాల వెనుక ప్రాంతీయ ఆకాంక్షలున్నాయి. కాబట్టి డీఎంకే తాజా పోరాట ఎజెండాలో ఎంత న్యాయమున్నదో, జట్టులో కపట కాంగ్రెస్‌ను కలుపుకొనిపోవడంలో అంతే నష్టమున్నది. పైగా అధికారంలో ఉన్నంత మాత్రాన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి లాంటి ఢిల్లీ దళారీ పాలకుల నేతృత్వంలో రాష్ట్రాల హక్కుల సాధన పోరు రెండో సమావేశం జరపాలని నిర్ణయించడం ప్రజాస్వామ్యవాదులకు ఎబ్బెట్టుగా అనిపిస్తున్నది. డీఎంకే, బీఆర్ఎస్ తలపెట్టిన పోరాటాన్ని, కాంగ్రెస్ కలుపుమొక్కను తీసేసి కొనసాగించగలిగితే, ఈ జట్టులో అధికారంలో లేకపోయినా సరే మిగతా ప్రాంతీయ పార్టీలు, సంఘాలు, మేధావులను భాగస్వామ్యులుగా మార్చగలిగితే మంచిది.

## ఆ ప్లేయర్ సీనియర్ అని మాపై పెత్తనం చెలాయించేవాడు..! రిషభ్ పంత్ సంచలన కామెంట్స్



రిషభ్ పంత్, గౌతం గంభీర్, యుజ్వేంద్ర చాహల్, అభిషేక్ శర్మ "ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో"లో పాల్గొన్నారు. పంత్, రోహిత్ శర్మను "టీమిండియాలో పెద్ద కోడలిలా" అని వర్ణించాడు, అతని ఆధిపత్యం గురించి హాస్యంగా మాట్లాడాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.ప్రస్తుతం టీమిండియా ఇంగ్లాండ్ టూర్‌తో బిజీగా ఉంది. బర్మింగ్‌హామ్‌లో రెండో టెస్టు ఆడుతోంది. ఆ మ్యాచ్ సంగతి పక్కనపెడితే.. ఈ టూర్ కంటే ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, రిషభ్ పంత్, యుజ్వేంద్ర చాహల్, అభిషేక్ శర్మ ఒక షోలో పాల్గొన్నారు. ది గ్రేట్ ఇండియన్ కపిల్ షోలో ఈ ముగ్గురు టీమిండియా ఆటగాళ్లు, కోచ్ గంభీర్ పాల్గొని సరదాగా కొన్ని విషయాలు పంచుకున్నారు. ఆ షోకు సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది. అందులో రిషభ్ పంత్ సరదాగా చెప్పిన కొన్ని సమాధానాలు వైరల్‌గా మారాయి. ఇండియన్ క్రికెట్ టీమ్‌లో జఠాని (తోటి కోడలు) ఎవరు? ఒక సీనియర్ అనే కారణంతో ఆమెలా ఇంట్లో అందరిపై పెత్తన ఎవరు చెలాయిస్తారని హోస్ట్ అడగ్గా.. అందుకు రిషభ్ పంత్ మరేమి ఆలోచించకుండా రోహిత్ భాయ్ అని సమాధానం ఇచ్చేశాడు.జట్టులో అందరిపై ఇంట్లో పెద్ద కోడలిలా రోహిత్ శర్మ అందరిపై పెత్తనం చెలాయిస్తాడంటూ పంత్ సరదాగా పేర్కొన్నాడు. ఆ వెంటనే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అతను రిటైర్ అయిపోయాడని అతని పేరు చెబుతున్నాడు అంటూ నవ్వాడు. ప్రస్తుతం ఈ కామెంట్స్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. టీమిండియాలోని ఆటగాళ్లంతా సరదా సరదాగా ఉంటారనే విషయం తెలిసిందే. గతంలో రోహిత్ శర్మ కూడా ఇదే షోలో పాల్గొని పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఆటగాళ్ల మధ్య ఉండే బాండింగ్‌తోనే వాళ్లంతా ఇంత ఓపెన్‌గా తమ తోటి ఆటగాళ్ల పేర్లు చెబుతున్నారని క్రికెట్ అభిమానులు అంటున్నారు. నిజానికి రోహిత్ శర్మ కాస్త కోపిష్టి మనిషే అయినా.. అందరితో చాలా కలుపుగోలుగా ఉంటాడు.కెప్టెన్‌గా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటాడో.. ఆఫ్ ది ఫీల్డ్ ఆటగాళ్లతో కలిసి అంతే అల్లరి చేస్తాడు. అతని కెప్టెన్సీలోనే టీమిండియా 2024లో టీ20 వరల్డ్ కప్, 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది. ఆటగాళ్లతో ఒక కెప్టెన్‌గా ఆ ర్యాపో మెయిటేన్ చేయకుంటే ఒక టీమ్‌గా ఇలాంటి విజయాలు సాధించడం కష్టం. వీటి కంటే ముందు.. రోహిత్ కెప్టెన్సీలోనే టీమిండియా 2023లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్ కూడా ఆడింది. ఒక ఆటగాడిగా టీమిండియాకు ఎంతో చేసిన రోహిత్, కెప్టెన్‌గా కూడా తన మార్క్ చూపించాడు. ఇటీవలె టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. గతేడాది టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ కూడా కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.

## ప్పుడూ అలాగే ఉంటాడు

## అతడో గుర్రం.. ఏంటి సిరాజ్ బ్రో అంత మాట అనేశావ్



**మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్‌ను 'గుర్రం' అని ప్రశంసించాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుంది.**

**ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో సిరాజ్ 6 వికెట్లు, ఆకాశ్‌దీప్ 4 వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను 407 పరుగులకు ఆలౌట్ చేశారు.**

**దీంతో భారత్ 180 పరుగుల ఆధిక్యం సాధించింది.**

**ఎప్పుడూ అలాగే ఉంటాడు అతడో గుర్రం.. ఏంటి సిరాజ్ బ్రో అంత మాట అనేశావ్**

ఇంగ్లండ్ తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో మూడో రోజు భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతమైన బౌలింగ్‌తో అదరగొట్టాడు. భారత జట్టుకు కొత్త బాల్ లభించగానే దూకుడు పెంచి ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌ను 407 పరుగులకు పరిమితం చేశాడు. దీంతో టీమ్ ఇండియాకు 180 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఇప్పుడు భారత్ విజయం వైపు దూసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. ఇంగ్లండ్ గడ్డపై ఆరు వికెట్లు తీసిన తర్వాత సిరాజ్ ఆ బాల్‌ను తన దగ్గర ఉంచుకొని టీమ్ ఇండియాలోని ఒక ఫాస్ట్ బౌలర్‌ను 'గుర్రం'గా సంబోధించాడు. ఇంతకీ అతను ఎవరిని, ఎందుకు అలా అన్నాడో చూద్దాం.ఇంగ్లండ్ తో జరిగిన మ్యాచ్‌లో సిరాజ్ 19.3 ఓవర్లలో 70 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ తో పాటు ఇంగ్లండ్‌లో తన కెరీర్‌లో మొదటి మ్యాచ్ ఆడుతున్న ఆకాశ్‌దీప్ నాలుగు వికెట్లు తీశాడు. బీసీసీఐ విడుదల చేసిన ఒక వీడియోలో సిరాజ్ ఆకాశ్‌దీప్ గురించి మాట్లాడుతూ.. అతను గుర్రం లాంటి వాడు. ఎప్పుడు అవకాశం కోసం రెడీగా ఉంటాడు. అవకాశం దొరికినప్పుడల్లా అద్భుతంగా రాణిస్తాడు. అతనితో కలిసి బౌలింగ్ చేయడం చాలా ఫన్నీగా ఉంటుంది. అతనిలో ఎంత ఆకలి ఉందో ఈ మ్యాచులో చూపించాడు." అని ప్రశంసించాడు.దీనిపై ఆకాశ్‌దీప్ కూడా స్పందించాడు.. "సిరాజ్ భాయ్ చాలా బాగా బౌలింగ్ చేస్తున్నాడు. మొదట్లో అతను రన్స్ ఎక్కువగా ఇవ్వలేదు. దానివల్ల బ్యాట్స్‌మెన్‌పై ఒత్తిడి పెరిగింది. ఆ ప్రయోజనమే నాకు లభించింది. అందుకే మొదట్లోనే రెండు వికెట్లు తీయగలిగాను." అంటూ చెప్పుకొచ్చాడు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టీమ్ ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో శుభమన్ గిల్(269 పరుగులు) అద్భుతమైన బ్యాటింగ్‌తో 587 పరుగుల భారీ స్కోర్‌ను సాధించింది. దీనికి సమాధానంగా.. ఇంగ్లండ్ జట్టు ఒక దశలో 84 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కానీ ఆ తర్వాత జేమీ స్మిత్(184 నాటౌట్), హ్యారీ బ్రూక్(158 పరుగులు) సెంచరీలు సాధించి, ఇంగ్లండ్ స్కోర్‌ను భారత్ స్కోర్‌కు చాలా దగ్గరగా తీసుకువచ్చారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 244 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఇప్పుడు టీమ్ ఇండియా భారీ టార్గెట్‌ను ఇచ్చి, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌ను వీలైనంత త్వరగా ముగించాలని చూస్తోంది.

# కేరళ లీగ్ ఆక్షన్లో సంజు శాంసన్ రికార్డ్.. కోచ్చి బ్లూ టైగర్స్ ఎంతకు కొన్నదో తెలుసా ?



ఒకప్పుడు టీం ఇండియాలో మంచి గుర్తింపు తెచ్చుకున్న సంజు శాంసన్ కేరళ క్రికెట్ లీగ్ ఆక్షన్‌లో రూ.26.60 లక్షలతో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. కోచ్చి బ్లూ టైగర్స్ అతన్ని కొనుగోలు చేసింది. అతని కెరీర్ లీగ్‌లోని ఇతర ఖరీదైన ఆటగాళ్ల వివరాలు తెలుసుకుందాం. భారత క్రికెట్‌లో ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్, కేరళ స్టార్ ప్లేయర్ సంజు శాంసన్. కేరళ క్రికెట్ లీగ్ రెండో సీజన్‌లో సంజు శాంసన్ మొదటిసారి ఆడబోతున్నాడు. ఈ లీగ్ వేలంలో సంజు శాంసన్ అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. కోచ్చి బ్లూ టైగర్స్ జట్టు తమ మొత్తం డబ్బులో సగానికి పైగా ఖర్చు చేసి సంజును కొనుగోలు చేసింది. ఈ భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌ను కోచ్చి జట్టు రూ.26.60 లక్షలకు కొని, లీగ్‌లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా మార్చింది. మొదట సంజును రూ.3 లక్షల బేస్ ప్రైస్‌కు లిస్ట్ చేశారు.. కానీ చూస్తుండగానే అతని ధర రూ.5 లక్షలు, ఆపై రూ.10 లక్షలు దాటింది. చివరికి కోచ్చి జట్టు రికార్డు ధరకు అతన్ని దక్కించుకుంది. కోచ్చికి ఉన్న రూ.50 లక్షల బడ్జెట్లో సగానికి పైగా మొత్తాన్ని సంజును కొనడానికి ఖర్చు చేసింది.2024 డిసెంబర్‌లో వాయనాడ్‌లో జరిగిన ప్రిపరేషన్ క్యాంపుకు హాజరుకాకపోవడం వల్ల విజయ్ హజారే ట్రోఫీ జట్టు నుండి సంజు శాంసన్‌ను తొలగించారు. ఆ తర్వాత సంజు కేరళ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే టోర్నమెంట్‌లో పాల్గొనడం ఇదే మొదటిసారి. గతేడాది సంజు తన ఇంటర్నేషనల్ కమిట్‌మెంట్లకు ప్రాధాన్యత ఇవ్వడానికి, కేరళ లీగ్ మొదటి సీజన్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. అప్పటికే అతడిని లీగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించారు. అయినా కూడా సంజూ ఈ సంచలన నిర్ణయం తీసుకున్నాడు.సంజు శాంసన్ ఇటీవల ఐపీఎల్ 2025లో కూడా ఆడాడు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా సంజు తొమ్మిది ఇన్నింగ్స్‌లలో 285 పరుగులు చేశాడు. పూర్తిగా ఫిట్‌గా లేకపోవడం వల్ల ఐపీఎల్‌లో అతను కొన్ని మ్యాచ్‌లలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడాడు. సంజు సహచరుడైన విష్ణు వినోద్‌ను ఏరిస్ కొల్లాం జట్టు రూ.13.8 లక్షలకు కొనుగోలు చేసింది. అతను లీగ్‌లో రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. కేరళ తరపున ప్రొఫెషనల్ ఆటగాడిగా ఆడుతున్న అనుభవజ్ఞుడైన ఆల్‌రౌండర్ జలజ్ సక్సేనాను అలెప్పి రిపుల్స్ జట్టు రూ.12.4 లక్షలకు దక్కించుకుంది. శాంసన్ భారతదేశం తరపున 16 వన్డే మ్యాచ్‌లు ఆడి, ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలతో కలిపి మొత్తం 510 పరుగులు చేశాడు. అలాగే, 42 టీ20 మ్యాచ్‌లలో మూడు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలతో కలిపి 861 పరుగులు చేశాడు.

## వీడెవడండీ సామీ..!

# ఒక్క టీ20 ఆడకుండానే.. అరుదైన రికార్డ్‌తోపాటు చెత్త జాబితాలోకి




అరుదైన రికార్డులతోపాటు బ్రాత్ వైట్ తన ఖాతాలో ఓ చెత్త రికార్డ్‌ను వేసుకున్నాడు. వంద టెస్టులు ఆడిన టాప్-6 స్పెషలిస్టు బ్యాటర్లలో లోయస్ట్ యావరేజ్ ఈ విండీస్ కెప్టెన్‌దే కావడం గమనార్హం. బ్రాత్‌వైట్ బ్యాటింగ్ సగటు 32.83గా ఉంది. ఆ తర్వాతి స్థానంలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ 36.11 సగటుతో నిలిచాడు. వీడెవడండీ సామీ..! ఒక్క టీ20 ఆడకుండానే.. అరుదైన రికార్డ్‌తోపాటు చెత్త జాబితాలోకి..!ఆధునిక క్రికెట్ ప్రపంచం టీ20 ఫార్మాట్‌తో నిండిపోయిన ఈ తరుణంలో, వెస్టిండీస్ ఓపెనర్ క్రెయిగ్ బ్రాత్‌వైట్ ఒక అరుదైన, బహుశా మరెవ్వరికీ సాధ్యం కాని రికార్డును నెలకొల్పాడు. అతను ఏకంగా 100 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన మొదటి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. అదీ కూడా ఒక్క అంతర్జాతీయ లేదా దేశీయ టీ20 మ్యాచ్ కూడా ఆడకుండానే ఇలాంటి అద్భుత జాబితాలో చోటు దక్కించుకున్నాడు. వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య గ్రెనడాలో జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్‌లో బ్రాత్‌వైట్ ఈ మైలురాయిని చేరుకున్నాడు.ఈ కాలంలో చాలా మంది ఆటగాళ్లు టీ20 లీగ్‌ల వైపు మొగ్గు చూపుతున్న వేళ, బ్రాత్‌వైట్ కెరీర్ ఒక విలక్షణమైన ఉదాహరణగా నిలుస్తుంది. అతను నిజమైన 'రెడ్-బాల్ స్పెషలిస్ట్'గా తనను తాను నిరూపించుకున్నాడు. ఓపెనర్‌గా, వెస్టిండీస్ జట్టుకు కెప్టెన్‌గా కూడా, బ్రాత్‌వైట్ టెస్ట్ క్రికెట్‌కు తన అంకితభావాన్ని చాటుకున్నాడు. అతని ఆటలో నిలకడ, సహనం, గట్టి పట్టుదల స్పష్టంగా కనిపిస్తాయి.బ్రాత్‌వైట్ 2011లో తన టెస్ట్ అరంగేట్రం చేసినప్పటి నుంచి వెస్టిండీస్ టెస్ట్ జట్టుకు వెన్నెముకగా మారాడు. అతను 100 టెస్టుల్లో 191 ఇన్నింగ్స్‌లలో 5,943 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. 2014లో బంగ్లాదేశ్‌పై సాధించిన 212 పరుగుల అతని అత్యధిక స్కోరు. అతని స్థిరత్వం, సుదీర్ఘంగా బ్యాటింగ్ చేసే సామర్థ్యం తరచుగా వెస్టిండీస్‌కు కీలక విజయాలను తెచ్చిపెట్టింది.ఈ రికార్డు గురించి బ్రాత్‌వైట్ మాట్లాడుతూ, ఇది అనుకోకుండా జరిగింది కాదని, 14 ఏళ్ల వయసులోనే 100 టెస్టులు ఆడాలనే లక్ష్యాన్ని తాను నిర్దేశించుకున్నానని పేర్కొన్నాడు. "నేను కేవలం ఇంకొక ఆటగాడిగా ఉండాలనుకోలేదు %-% నేను ఒక ప్రభావాన్ని సృష్టించాలనుకున్నాను," అంటూ చెప్పుకొచ్చాడు. అతని మాటలు టెస్ట్ క్రికెట్ పట్ల అతనికున్న ప్రేమను, కమిట్‌మెంట్‌ను తెలియజేస్తున్నాయి.బ్రాత్‌వైట్ కెప్టెన్‌గా కూడా జట్టును 39 టెస్టుల్లో నడిపించాడు. ఇది సర్ గ్యారీ సోబర్స్ తర్వాత వెస్టిండీస్ కెప్టెన్లలో నాలుగో స్థానం సాధించేలా చేసింది. అతని నాయకత్వంలో, వెస్టిండీస్ 2024లో గాబ్బాలో, 2025లో ముల్తాన్‌లో చారిత్రాత్మక విదేశీ విజయాలు సాధించింది. టెస్ట్ ఇన్నింగ్స్‌లో ఐదుసార్లు 400 కంటే ఎక్కువ బంతులను ఎదుర్కొన్న ఘనత కూడా అతని సొంతం. 2022లో ఇంగ్లండ్‌పై ఏకంగా 673 బంతులను ఎదుర్కొని వెస్టిండీస్ తరపున అత్యధిక బంతులు ఎదుర్కొన్న ఆటగాడిగా నిలిచాడు.టీ20 క్రికెట్ ప్రభావం ఎక్కువగా ఉన్న ఈ సమయంలో, క్రెయిగ్ బ్రాత్‌వైట్ తన 100 టెస్ట్ మ్యాచ్‌లతో, నిస్సందేహంగా క్రికెట్ అభిమానులకు, ముఖ్యంగా టెస్ట్ క్రికెట్ ప్రియులకు ఒక స్ఫూర్తిగా నిలిచాడు. అతని అంకితభావం, పట్టుదల, సంప్రదాయ క్రికెట్‌కు అతని నిబద్ధత నిజంగా ప్రశంసనీయం. ఈ ప్రత్యేకమైన ఘనత బ్రాత్‌వైట్‌ను క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానంలో నిలబెడుతుంది.బ్రాత్‌వైట్ కాతాలో చెత్త రికార్డు..అరుదైన రికార్డులతోపాటు బ్రాత్ వైట్ తన ఖాతాలో ఓ చెత్త రికార్డ్‌ను వేసుకున్నాడు. వంద టెస్టులు ఆడిన టాప్-6 స్పెషలిస్టు బ్యాటర్లలో లోయస్ట్ యావరేజ్ ఈ విండీస్ కెప్టెన్‌దే కావడం గమనార్హం. బ్రాత్‌వైట్ బ్యాటింగ్ సగటు 32.83గా ఉంది. ఆ తర్వాతి స్థానంలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ 36.11 సగటుతో నిలిచాడు.సెంచరీలలోనూ..బ్రాత్‌వైట్ మొత్తం 12 సెంచరీలు బాదాడు. 100 టెస్టు క్లబ్‌లో చేరిన ప్లేయర్లలో అతి తక్కువ సెంచరీలు బాదిన రెండో ప్లేయర్‌గా నిలిచాడు. మొదటి స్థానంలో న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ (7 సెంచరీలు) ఉన్నాడు. మరిన్ని క్రికెట్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# నాతో తప్పుడు పనులు చేయించింది టీమిండియా 'బావ': రిషబ్ పంత్ సంచలన వ్యాఖ్యలు



కపిల్ శర్మ షో ప్రోమో ప్రకారం టీమిండియా బావ ఎవరో తెలిపిపోయింది. ఇక రిషబ్ పంత్‌తో బలవంతంగా కొంతమంది ప్లేయర్లు తప్పుడు పనులు చేయించారంట. అది ఎవరనేది తెలియాలంటే కచ్చితంగా కపిల్ శర్మ షో ప్రసారం అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందే. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, స్టార్ పేసర్ మహ్మద్ షమీ, యువ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్.. ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఈ ముగ్గురి గురించే పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా కపిల్ శర్మ షోలో జరిగిన సరదా సంభాషణ, ఆ తర్వాత రిషబ్ పంత్ ఇటీవల తన ఆటతీరుపై చేసిన వ్యాఖ్యలు అభిమానుల్లో ఆసక్తిని రేపుతున్నాయి. కపిల్ శర్మ షోలో "టీమిండియా బావ"పై ఆసక్తికర చర్చ..!తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న "ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో" ప్రోమోలో గౌతమ్ గంభీర్, రిషబ్ పంత్, చాహల్, అభిషేక్ పాల్గొనడం విశేషం. ఈ ప్రోమోలో కపిల్ శర్మ, రిషబ్ పంత్‌ను "టీమిండియా బావ ఎవరు?" అని అడగ్గా, పంత్ తడుముకోకుండా మహ్మద్ షమీ పేరు చెప్పాడు. దీనికి గంభీర్ స్పందిస్తూ "గత 2 నెలలుగా అతను ఇంటికి రాలేదు" అంటూ సరదాగా వ్యాఖ్యానించాడు. ఈ సంభాషణ షమీకి జట్టులో ఎంత ప్రత్యేక స్థానం ఉందో, ఆటగాళ్ల మధ్య ఎంత స్నేహపూర్వక వాతావరణం ఉందో తెలియజేస్తోంది. గతంలో షమీ తన వ్యక్తిగత విషయాలపై ఎక్కువ దృష్టి పెట్టలేదని, క్రికెట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాడని గౌతమ్ గంభీర్ వ్యాఖ్యానించిన సందర్భాలు కూడా ఉన్నాయి.షమీ పునరాగమనంపై గంభీర్ అప్డేట్..గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహ్మద్ షమీ తిరిగి జట్టులోకి రావాలని తాను కోరుకుంటున్నట్లు పలు సందర్భాల్లో వెల్లడించారు. షమీ గాయం నుంచి కోలుకొని తిరిగి లయను అందుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌కు దూరమైనప్పటికీ, గంభీర్ షమీ ఫిట్‌నెస్ సాధించి తిరిగి జట్టులోకి వస్తాడని, ముఖ్యంగా కీలకమైన మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండాలని భావిస్తున్నట్లు గతంలోనే తెలిపారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత బౌలర్లు అంతగా రాణించకపోవడంతో, షమీ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.వాళ్లు నాతో తప్పుడు పనులు చేయిస్తారు: రిషబ్ పంత్..ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో రిషబ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు సాధించి అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. దీంతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానానికి చేరుకున్నాడు. అయితే, రెండో టెస్ట్ మ్యాచ్‌లో పంత్ దూకుడుగా ఆడి అనవసర షాట్‌తో వికెట్ కోల్పోయిన సంగతి తెలిసిందే. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీనిపై మాజీ క్రికెటర్ దినేష్ కార్తీక్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పంత్‌కు తప్పుడు సంకేతాలు పంపి ఉండవచ్చని పరోక్షంగా ఆరోపించారు. పంత్ వంటి ఆటగాడితో ఎలా వ్యవహరించాలో గంభీర్ తెలుసుకోవాలని కార్తీక్ అభిప్రాయపడిన సంగతి తెలిసిందే.కపిల్ శర్మ షో ప్రోమో ప్రకారం టీమిండియా బావ ఎవరో తెలిపిపోయింది. ఇక రిషబ్ పంత్‌తో బలవంతంగా కొంతమంది ప్లేయర్లు తప్పుడు పనులు చేయించారంట. అది ఎవరనేది తెలియాలంటే కచ్చితంగా కపిల్ శర్మ షో ప్రసారం అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందే. అలాగే టీమిండియా క్వీన్ ఎవరనేది కూడా అభిషేక్ శర్మ తెలిపాడు. కాగా, ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో ఈ ఎపిసోడ్ జులై 5న నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. ఆ షో ప్రసారం అవ్వగానే టీమిండియాకు సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన విషయాలు బయటకు వస్తాయి.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com